
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 10, మార్చి 2024 | 16 పేజీలు



## యాదగిరీశుని వార్షిక బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు !

- ఈ నెల 11 నుండి 21 వరకు మహాక్రతువులు
- వివిధ అలంకారాల్లో దర్శమివ్వనున్న లక్ష్మీనరసింహస్వామివారు
- ప్రత్యేక ఏర్పాట్లకు సన్నద్ధమైన అధికారులు
- నూతన ప్రభుత్వ హయాంలో మరింత మెరుగ్గా జరిగేందుకు కసరత్తులు

8లో...




# అభ్యర్థుల ఖరారులో అధిష్టానాలు..!

**ప్రభాతవార్త, సూర్యాపేట :** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ మరో నాలుగైదు రోజుల్లో ప్రకటించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఈ మేరకు వివిధ రాజకీయ పక్షాలు ఎన్నికలకు సమాయత్తం అవుతున్నాయి. ఆయా పార్టీలు మ్యానిఫెస్టోలతో మరోమారు ప్రజల ముందు ప్రత్యక్షం కానున్నాయి. ఈ నేపథ్యంలో అభ్యర్థుల ఖరారులో రాజకీయ పక్షాల అధిష్టానాలు తలమునకలు అయ్యాయి. ఇప్పటికే బీజేపీ, తెలంగాణ రాష్ట్రంలో 9 లోక్‌సభ స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భువనగిరి లోక్‌సభ నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా బూర నర్సయ్యగౌడ్‌ను ప్రకటించారు. కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ రాష్ట్రంలో నలుగురు అభ్యర్థులను ఖరారు చేసింది. నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గంలో నుండి కొందూరు రఘువీర్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది.

- టిక్కెట్ ఆశించి భంగపడ్డ పటేల్‌రమేష్‌రెడ్డి
- లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తమవుతున్న రాజకీయ పక్షాలు

యువతకు ఐదు గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ హామీ




2లో..

# అధికారులపై రాజకీయ ఒత్తిడిలు ఉండవు



- ప్రజాపాలన అందించాలి
- అభివృద్ధే లక్ష్యంగా అడుగులు
- హుజూర్‌నగర్‌లో రహదారులకు రూ.5.30 కోట్లు విడుదల
- కోదాడలో షాదీఖానాకు రూ.3కోట్లు విడుదల
- నీటి సమస్య తలెత్తకుండా చూడాలి
- హుజూర్‌నగర్, సూర్యాపేట నియోజకవర్గాల్లో మంత్రి ఉత్తమ్ సుడిగాలి పర్యటన





**ప్రభాతవార్త, సూర్యాపేట :** అభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నాం ... పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం. అధికారులపై ఇక రాజకీయ పరమైన ఒత్తిడిలు ఉండవు. ప్రజలకు ప్రజాపాలన అందించండి. అధికారులు చిత్తశుద్ధితో నిజాయతీగా పనిచేయండి. అభివృద్ధి పనులను సమర్ధవంతంగా అమలు చేయండి. అర్హులందరికి ప్రభుత్వ పథకాలు, గ్యారెంటీలు అందేలా చూడండి. అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ రాజీ పడదు. తెలంగాణ ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పును శాసనసభ ఎన్నికల్లో ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అధికారులు తమ పనితీరులో ఎక్కడ కూడా నిజాయతీ తగ్గకుండా చిత్తశుద్ధితో పనిచేయాలి. ముందుకు సాగాలి. అందరి ప్రశంసలను పొందాలి. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్ళు వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం హుజూర్‌నగర్, సూర్యాపేట నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి శంకుస్థాపనలు చేశారు.

2వ పేజీలో...

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఇటుక బట్టీలు

*తుర్కపల్లి ప్రభాతవార్త:* నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు పుట్టుకొస్తున్నాయి. మామూళ్ల మత్తులో జరుగుతున్న సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకుండా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణ బలంగా వినిపిస్తున్నాయి. ఫలితంగా తుర్కపల్లి మండలంలో ఇటుక బట్టీల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా నిబంధన విరుద్ధంగా దర్జాగా నిర్వహిస్తున్నారన్న ఆరోపణ సైతం లేకపోలేదు. తుర్కపల్లి మండలంలో ఎక్కడ చూసిన నిబంధనల విరుద్ధంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టి దర్శనమిస్తుండడం గమనార్హం.

- చోద్యం చూస్తున్న అధికారులు
- బుగ్గిపాలు అవుతున్న బాలకార్మికులు



2లో..

# అభ్యర్థుల ఖరారులో అధిష్టానాలు ...!

మొదటి పేజీ తరువాయి

భారత రాష్ట్ర సమితి రాష్ట్రంలో నలుగురు అభ్యర్థులను ఖరారు చేసినప్పటికి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని భువనగిరి, నల్గొండ లోక్‌సభ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించలేదు. ఆశావాహులు మాత్రం తమకు ఉన్న పలుకుబడిని ఉపయోగించి టిక్కెట్లు సాధించేందుకు పైరవీలు కొనసాగిస్తున్నారు. మరో వారం రోజుల్లో ఆయా రాజకీయ పక్షాలు రాష్ట్రంలోని 17 స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు ఎన్నికల స్క్రీనింగ్ కమిటీలు ఎప్పటికప్పుడు సమావేశం అయ్యి ధరఖాస్తులను పరిశీలించి ఆశావాహుల రాజకీయ నేపథ్యాన్ని తెలుసుకుని టిక్కెట్లను ఖరారు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ అధిష్టానం ఈ సారి లోక్ సభ ఎన్నికల్లో యువతకు ఐదు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చింది. దేశవ్యాప్తంగా మెజార్టీ స్థానాలను గెలుచుకుని కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే యువతకు ఐదు గ్యారెంటీలు అమలు చేసి తీరుతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు. సదరు గ్యారెంటీలతో యువతను చైతన్య పరిచి ఎన్నికల్లో ఓట్లను దండుకునేందుకు కాంగ్రెస్ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతుంది. ఎన్నికల్లో గెలవగానే దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 30లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ అధిష్టానం హామీ ఇచ్చింది. అప్రెంటీస్‌షిప్ హక్కు చట్టాన్ని తీసుకువస్తామని తద్వారా డిప్లమా, డిగ్రీ పూర్తి చేసి ఖాళీగా ఉన్న 25 సంవత్సరాలలోపు యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉపాధి లభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏడాది అప్రెంటీస్‌షిప్ కాలంలో యువతకు రూ.1లక్ష చెల్లిస్తామని అన్నారు. ఉద్యోగ నియామక పరీక్షల ప్రశాపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కఠినమైన చట్టాన్ని అమలు చేస్తామని యువ న్యాయ్ పేరిట ఐదు గ్యారెంటీలు అమలు చేసి తీరుతామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు. ఆయన నాయకత్వంలో భారత్‌జోడో న్యాయ్ మాత్ర దేశంలో కొనసాగుతున్న నేపథ్యంలో హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పిస్తామని, స్టాటప్‌లకై రూ.5వేల కోట్లతో నిదిని ఏర్పాటు చేసి జిల్లాల వారీగా పంపిణీ చేస్తామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో ఈ ఐదు గ్యారెంటీలను విస్తృతంగా ప్రచారం చేసి యువతను తమ వైపు తిప్పుకునేందుకు ఓట్లను రాబట్టుకునేందుకు అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తుంది. అంతేకాకుండా బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ప్రజలను చైతన్య పరచనున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తదితర అంశాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి కేంద్ర ప్రభుత్వ వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. అదేవిధంగా బీజేపీ, బీఆర్ఎస్‌లు కూడా ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని మెజార్టీ స్థానాల్లో గెలుపొందేందుకు ప్రయత్నిస్తున్నాయి. సాధ్యమైనంత తొందరలో అభ్యర్థులను ప్రకటించి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసేందుకు సమాయత్తం అవుతున్నారు. నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పొందూర్ రఘువీర్‌రెడ్డిని పార్టీ అధిష్టానం నిర్ణయించిన సంగతి తెలిసిందే. మాజీ మంత్రి జానారెడ్డి తనయుడు రఘువీర్‌రెడ్డి. ఆయన చిన్న కుమారుడు జయవీర్‌రెడ్డి నాగార్జునసాగర్ శాసనసభ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన సంగతి తెలిసిందే. అధిష్టానం జానారెడ్డి పెద్ద కుమారుడు అయిన రఘువీర్‌రెడ్డి నల్గొండ ఎంపీ టిక్కెట్‌ను కేటాయించింది. దాంతో ఆయన ఇరువురి కుమారులకు రాజకీయ భవిష్యత్తు కలిగింది. డిగ్రీ పూర్తి చేసిన రఘువీర్‌రెడ్డి వృత్తి వ్యాపారం. 2009లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సభ్యుడిగా రఘువీర్‌రెడ్డి పనిచేశారు. 2014 -2018లో పీసీసీ సభ్యుడిగా 2021లో పీసీసీ ప్రధాన కార్యదర్శిగా రఘువీర్‌రెడ్డి పనిచేశారు. జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి గెలుపొందేందుకు ఇప్పటి నుంచే వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. నల్గొండ జిల్లాలో ఇద్దరు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నందున రఘువీర్‌రెడ్డిని గెలిపించేందుకు బాధ్యతలను భుజస్కంధాలపై వేసుకుని ముందుకు సాగేందుకు సమాయత్తం అవుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు లోక్ సభ స్థానాలను తమ ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ సర్వశక్తులు ఒడ్డేందుకు కృషి చేస్తుంది. కాగా నల్గొండ లోక్‌సభ టిక్కెట్ తనకే వస్తుందని ఆశించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి మరోసారి భంగపడ్డారు. ఏఐసీసీ అగ్రనేతల హామీతో అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ ఉపసంహరించుకున్న పటేల్ రమేష్‌రెడ్డి నల్లగొండ లోక్‌సభ టిక్కెట్ వస్తుందని ఆశించారు. పరిస్థితులు అందుకు భిన్నంగా మారడంతో ఆయన తీవ్ర నిరాశకు గురయ్యారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించి రమేష్‌రెడ్డి భంగపడ్డారు. కాంగ్రెస్ అధిష్టానం నల్గొండ ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం ఇస్తామని హామీ ఇచ్చి నామినేషన్ ఉపసంహరింపజేశారు. ప్రస్తుతం టిక్కెట్ మరొకరికి కేటాయించడంతో రమేష్‌రెడ్డి వర్గీయులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. సూర్యాపేట ఎమ్మెల్యేగా రామిరెడ్డి దామోదర్‌రెడ్డిని గెలిపించేందుకు పటేల్‌రమేష్‌రెడ్డి ఎంతగానో కృషి చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రమేష్‌రెడ్డికి టిక్కెట్ దక్కలేదు. అప్పుడు కూడా నల్గొండ ఎంపీ టిక్కెట్ ఇస్తామని హామీ ఇచ్చి మొండిచెయ్యి చూపడంతో రెండు సార్లు కూడా రమేష్‌రెడ్డి టిక్కెట్ ఆశించి భంగపడ్డారు. భవిష్యత్తులో రాజకీయ పరిస్థితులు ఎలా ఉంటాయో వేచి ఊడాల్సిందే. ఏది ఏమైనప్పటికి లోక్ ఎన్నికల హీట్ రోజురోజుకు పెరుగుతుంది. రాజకీయ పక్షాలు, ఎత్తులకు పైఎత్తులు వేస్తూ ఎన్నికల బరిలోకి దిగనున్నారు.

# అధికారులపై రాజకీయ ఒత్తిడిలు ఉండవు



మొదటి పేజీ తరువాయి

అధికారులతో నిర్వహించిన సమీక్షా, సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. పలు సూచనలు ఇచ్చారు. రెండు నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు. హుజూర్‌నగర్‌లో డౌన్‌హాల్‌ను పరిశీలించి సుందరీకరణకు, టౌన్ హాల్ అభివృద్ధికి కోటి రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. టౌన్ హాల్‌లో చిన్న మధ్యతరగతి కుటుంబాలు శుభకార్యాలు జరుపుకునేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. హుజూర్‌నగర్ పట్టణంలో ప్రధాన రహదారులకు రూ.5.30 కోట్లు మంజూరు చేశారు. అదేవిధంగా పైపులైన్‌ల నిర్మాణం, డ్రైన్‌ల మరమ్మత్తులను వెంటనే పూర్తి గావించాలన్నారు. గ్రంధాలయ భవన పనులు వేగవంతం చేయాలన్నారు. నియోజకవర్గంలో మిగిలిన రింగ్ రోడ్డు పనులు పూర్తి గావించాలన్నారు. మున్సిపాలిటీలో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, చెడిపోయిన బోర్లను రిపేర్ చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.2.25 కోట్లతో సిటీస్కాన్ మిషన్‌ను మంజూరు చేయించామన్నారు. రాజకీయాలకు అతీతంగా మీ హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. మేళ్ళచెరువు మహాశివరాత్రి జాతరకు రూ.1కోటి మంజూరు చేయించామన్నారు. ముస్లీం బజార్‌లో షాధిఖానా మంజూరు చేయించారు. కోదాడలోని ఈద్గాలో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రూ.2కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కోదాడలో షాదీఖానాకు రూ.3కోట్లు మంజూరు చేయించినట్లు మంత్రి స్పష్టం చేశారు. క్రిష్టియన్ స్మశాన వాటికకు రూ.50లక్షలు మంజూరు చేశారు. కోర్టు కాంప్లెక్స్‌పై 5 ఎకరాలు కేటాయించాలని బార్ అసోసియేషన్ సభ్యులు కోరినందున పరిశీలించాల్సిందిగా హుజూర్‌నగర్ ఆర్డీవోను ఆదేశించారు. త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కృష్ణానదిలో పులిచెంతల బ్యాక్ వాటర్ నందు గతంలో పైప్‌ల ద్వారా త్రాగునీరు సరఫరా చేసినందున తిరిగి అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కోదాడలో రూ.5కోట్లతో నూతనంగా నిర్మాణం చేసిన కోదండ రామచంద్రస్వామి వారి దేవాలయాన్ని మంత్రి సందర్శించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు పూర్ణకుంభంతో మంత్రికి స్వాగతం పలికారు. కోదాడ ఈద్గాను పరిశీలించారు. మత పెద్దలతో ప్రజాప్రతినిధులతో చర్చించారు. సూర్యాపేటలో భరోసా షీటింగ్ కార్యాలయాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా సూర్యాపేట జీజీహెచ్ ఆసుపత్రి ఆవరణలో నిర్మాణ పనులు చేపట్టనున్న సూపర్ స్పెషాలిటీ టీచింగ్ ఆసుపత్రి స్థల పరిశీలన చేశారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని, విద్య, వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో వైద్యుల కొరత లేకుండా మౌళిక వసతులు మంత్రి ఉత్తమ్ తెలిపారు. సర్వే 765,766లో ఐదు ఎకరాలు 8.5కుంటల స్థలంలో రూ.190.50 కోట్లతో చేపట్టే సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి, టీచింగ్ ఆసుపత్రి పనులను వెంటనే చేపట్టాలని సంబంధిత ఇంజనీర్‌లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యేల్, కలెక్టర్ ఎస్.వెంకటరావు, ఎస్పీ రాహుల్‌హెగ్దే, జీజీహెచ్ పర్యవేక్షకులు మురళీధర్‌రెడ్డి, జిల్లా వైద్యశాఖ అధికారి డా.కోటాచలం, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శారద, తహసిల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, డీఎస్పీ రవి, ఈఈ అజీజ్, ఎంపీడీవోలు, తహసిల్దార్‌లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.







# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఇటుక బట్టీలు

మొదటి పేజీ తరువాయి

మండల కేంద్రంతోపాటు మల్కాపురం, వీరారెడ్డిపల్లి, పల్లెపహాడ్, ధర్మారం గ్రామాల్లో ఇటుక బట్టీలు కొనసాగుతున్నాయి. ప్రజలు నివసించే ప్రాంతాలకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఇటుక బట్టీలు నిర్వహించాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఇటుక బట్టీల వ్యాపారులు సంబంధిత అధికారులకు చేతులు తడిపి తమ వైపు రాకుండా మచ్చిక చేసుకుని ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. నిబంధనలు ఉన్న వాటిని వ్యాపారులు తుంగలో తొక్కుతున్నారు. రాజధానికి సమీపంలోని తుర్కపల్లి మండలం ఉండడంతో ఇటుకల తయారీ వ్యాపారులకు పుష్కలంగా డిమాండ్ ఉంది. వాస్తవంగా ఇటికలు తయారు చేసే వ్యాఆపారులు సంబంధిత అధికారుల నుంచి అనుమతులు పొంది ఇటుక బట్టీలు నిర్వహించాల్సి ఉంది. వాస్తవంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు లేవనే సంబంధిత గ్రామపంచాయతీలో అనుమతులు పొంది ఇటుక బట్టీల వ్యాపారులు జిల్లా అటవీ శాఖ పొల్యూషన్ శాఖ అధికారులకు దరఖాస్తులు పెట్టుకొని అనుమతులు పొందిన తర్వాతనే ఇటుక బట్టీలను నిర్వహించాల్సి ఉంది. ఇవి తుర్కపల్లి మండలంలో నిర్వహించకుండానే నిబంధనల విరుద్ధంగా గ్రామాలకు



సమీపంలోనే యదేచ్ఛగా ఇటుక బట్టీలు నిర్వహిస్తుండడంతో సంబందిత గ్రామాల ప్రజలు వాతావరణం కాలుష్యం లోపంతో తీవ్ర అనారోగ్యానికి గురై ప్రమాదాలు సైతం లేకపోలేదు. దీనికి తోడు ఇటుకల తయారీ ఉపయోగించ మట్టిని సైతం స్థానిక రెవెన్యూ అధికారుల అనుమతులు లేకుండానే సంబందిత గ్రామాల్లోని చోట మోటా నాయకులను మచ్చిక చేసుకుని దర్జాగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న తుర్కపల్లి మండలంలో అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న సంబంధిత అధికారులు చూచి చూడనట్లు వ్యవహరిస్తున్న సంఘటనల వెనుక ఉన్న అంతర్యం ఏమిటని పలువురు



నిశితంగా ప్రశ్నిస్తున్నారు. 6 నుంచి 14 సంవత్సరాలలోపు పిల్లలంతా విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాలలో ఉండాలి. కానీ ఇటుకలు తయారు చేసే కార్మిక పిల్లల బాల్యం మట్టిలోనే మగ్గుతోంది. పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన చిన్నారులు ఇటుక బట్టీలో కూలీలుగా మారి తమ శ్రమను ధారపోస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజల జీవితాలలో చెలగాటం ఆడుతున్న ఇటుక వ్యాపారులపై ఏ మేరకు కొరడా జలపిస్తారో, విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన విద్యార్థులను పనిలో పెట్టుకోకుండా సంబంధిత అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# శ్రీ అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు





**చౌటుప్పల్, మార్చి 9 ప్రభాతవార్త**

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో 50వ మహా శివరాత్రి వేడుకలను శుక్రవారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం నుంచే వేలాది మంది భక్తులు ఆలయానికి చేరుకుని పూజలు జరిపారు. భక్తి శ్రద్ధలతో అభిషేకాలు, గణపతిపూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక గాంధీ పార్కులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో శ్రీ అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణోత్సవం వేడుకలను అర్ధరాత్రి వరకు అంగరంగ వైభవంగా జరిగింది. ఉప్పల కృష్ణ నివాసం నుంచి అమ్మవారి అలంకరణ, స్వామి వారి అలంకరణ అనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన రథంపై కోలాట మహిళల జయజయ ధ్వనుల మధ్య జాతీయ రహదారి నుంచి ఆలయం వరకు, అక్కడి నుంచి గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన కల్యాణ మండపం వరకు ఎదుర్కోళ్లను నిర్వహించారు. అనంతరం వేలాది మంది భక్తజనుల జయజయ ధ్వనులు, వేద పండితుల మంత్రోత్సవాల మధ్య ఉప్పల వెంకయ్యగుప్తా-వెంకటమ్మ దంపతుల కుమారులు ఉప్పల కృష్ణ-కుసుమ, అశోక్‌కుమార్-పద్మలు కళ్యాణం కడు కమనీయంగా నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, ప్రతినిధులు కాంశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, గుర్రం వెంకటేశం, తూర్పాటి నర్సింహా, పోలోజు శ్రీలత శ్రీనివాసచారి, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి శిరీష పరమేష్, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, పట్టణ ప్రముఖులు మంచికంటి భాస్కర్‌గూప్త, మునుకుంట్ల సత్యనారాయణ, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాచెపల్లి ప్రకాష్‌గుప్తా, నల్ల పర్వతాలు యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన పూజారి పెద్ది సుధాకర్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు కళ్యాణం నిర్వహించారు. కల్యాణ అనంతరం లింగోద్భవ సమయంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా శివపార్వతుల కల్యాణం

**హాలియా, మార్చి 09, ప్రభాతవార్త:**



మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా అనుముల మండలంలోని పేరూరు గ్రామంలో శ్రీస్వయంభూ సోమేశ్వరస్వామి అలయంలో స్వామివారి కల్యాణాన్ని శనివారం తెల్లవారుజామున ఘనంగా నిర్వహించారు. అర్చకులు గంగపురం రాకేష్‌శర్మ అధ్వర్యంలో వేదమంత్రోచ్చారణ నడుమ స్వామివారి కల్యాణ తంతు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. భక్తులు శివ పార్వతులను దర్శించుకొని తమ మొక్కులను తీర్చుకుని కానుకలను సమర్పించారు. శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజా, అర్చన, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో అలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, దేవాదాయ శాఖ ఈవో వెంకటనారాయణ, కమిటీ సభ్యులు చెన్నబోయిన శ్రీనయ్య, యడవెల్లి సునిత, జానపాటి వెంకన్న, కొండోజు సైదాచారి, అంగోతు పాండునాయక్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ముగిసిన సాగర్ మాత ఉత్సవాలు

**హాలియా, మార్చి 9, ప్రభాతవార్త:**

విజయపురి సౌత్‌లోని సాగర్ మాత పుణ్యక్షేత్రం గత మూడు రోజులుగా జరుగుతున్న సాగర్ మాత మహోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు పీఠాధిపతులు డాక్టర్ చిన్నబత్తిని భాగ్యయ్య పాల్గొని సాగర్ మాత విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నబత్తిని భాగ్యయ్య మాట్లాడుతూ సాగర్ మాత దీవెనలు అందరిపై ఉంటాయని అన్నారు. సాగర్‌మాతను ఆరాధించే భక్తులకు కోరిన కోరికలను తీరుస్తుందని ఆమె వరాల మాత అని అన్నారు. అనంతరం సాగర్‌మాత మహోత్సవాల దివ్యబలి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సాగర్ మాత పుణ్యక్షేత్రం విచారణ గురువులు గురుశ్రీ పామిశెట్టి బాలసాగర్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతుందని అన్నారు. సాగర్‌మాత ప్రాంగణంలో భక్తులకి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంకాలం రైట్ బ్యాంక్ పురవీధులలో సాగర్ మాత రథోత్సవాన్ని నిర్వహించారు.




భక్తుల కొరకు శిలువ దారి బైబిల్ నాటకాన్ని ప్రదర్శించారు. సాగర్‌మాత మహోత్సవాన్ని పురస్కరించుకొని సాగర్‌మాత పుణ్యక్షేత్రం వీదులన్నీ వివిధ రకాల వ్యాపారస్తుల దుకాణాలతో సందడిగా మారింది. జాయింట్ వీల్ టోరిటోర, ట్రైన్, రంగులరాట్నం గుర్రాలు పిల్లలకు పెద్దలకు ఆనందాన్ని కల్పించింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసు శాఖ పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు.

## మహాత్ముడికి చేనేతల వినతి

**చౌటుప్పల్, మార్చి 9 ప్రభాతవార్త**



చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు ఘోరంగా విఫలం చెందుతున్నారని, సత్వరం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం గాంధీ పార్కులోని మహాత్మాగాంధీ విగ్రహానికి విన్నవించారు. ఈ సందర్భంగా చేనేత సంఘం రాష్ట్ర అధ్యక్షులు కందగట్ల భిక్షపతి మాట్లాడుతూ చేనేత కార్మికుల గత పథకాలు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సత్వరం పరిష్కరిచాలని, లేని పక్షంలో ఈ నెల 11న టెస్కో ఆపీసు ముందు చేనేత కార్మికులతో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రం నర్సింహా, వనం ధనుంజయ్య, గోశిక స్వామి, సుంకి రవి, గంజి మురళీధర్, పున్న వెంకటేశం, కాటబత్తిని బీమయ్య, బత్తుల చంద్రయ్య, దోర్నాల సత్తిబాబు, చక్రపాణి, వైకుంతం, పురుషోత్తం, ధనుంజయ్య తదితరులున్నారు.

## రఘువీర్‌కు ఎంపి టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కౌన్సిలర్లు,నాయకులు

**హాలియా, మార్చి 9, ప్రభాతవార్త:**



నల్లగొండ ఎంపి అభ్యర్థిగా కుందూరు రఘువీర్‌రెడ్డిని కాంగ్రెస్ అదిష్టానం ప్రకటించడం పట్ల నందికొండ కాంగ్రెస్ కౌన్సిలర్‌లు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కుందూరు రఘువీర్‌రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో రఘువీర్‌ను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. రఘువీర్ గెలుపు కొరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ మంగ్తా నాయక్, పగడాల నాగరాజు, ఆదాసు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా పోటీలను నిర్వహించుకోవాలి

**చౌటుప్పల్, మార్చి 9 ప్రభాతవార్త;** యువతలో క్రీడా పోటీలు స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొనేలా చేస్తుందని ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. ఎల్లగిరి, ఖైతాపురం, తూఫ్రాన్‌పేట గ్రామాల ఎంపిటిసి పరిధిలో కెవైటి ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లను శనివారం ఆయన ప్రారంభించారు. క్రీడల్లో ప్రథమ బహుమతి కింద ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి రూ.60 వేలు సమకూర్చగా, ద్వితీయ బహుమతి కింద రిక్కల భాస్కర్‌రెడ్డి రూ.30 వేల నగదును సమకూర్చారు. షీల్డ్ దాతగా సంగం గ్రూప్ ఆఫ్ హోటల్స్ ఎండి.చంద్రశేఖర్‌రెడ్డి సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఎల్లగిరి మాజీ సర్పంచు రిక్కల ఇందిరా సత్తిరెడ్డి, గుడ్డేటి యాదయ్య, క్రీడల నిర్వాహకులు ఎండి.ఇబ్రహీం, రిక్కల మహేందర్‌రెడ్డి, వెల్మ రామలింగారెడ్డి, బాలగోని నరసింహా, మన్నె ప్రవీణ్‌రెడ్డి, కందగట్ల జంగారెడ్డి, బక్కతట్ల శ్రీశైలం, యాదగిరి, క్రీడాకారులు, ఆయా గ్రామల ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## చలివేంద్రం ప్రారంభం

**చౌటుప్పల్, మార్చి 9 ప్రభాతవార్త**



వేసవిలో ప్రజలు, ప్రయాణికుల దామార్తిని తీర్చడం కోసం చలివేంద్రాలు ఎంతగానో దోహదపడుతాయని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ పట్టణంలోని చిన్నకొండూరు రోడ్డు వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నాంపల్లి రాజయ్య-సావిత్రిమ్మల జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు దాచెపల్లి ప్రకాష్‌గుప్తా, కటకం ప్రశాంత్, కొసనం రాంరెడ్డి, తిరందాసు జగన్, మొగుదాల రమేష్‌గౌడ్, బొబ్బిళ్ల మురళి, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, పోలోజు శ్రీనివాసచారి, చిలువేరు మంగయ్య తదితరులున్నారు.




# ఎమ్మెల్యే పద్మమ్మ మాట.. మా బాట..

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**

గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసే నిధులతో పనులు చేపట్టే కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాల్లోని యువకులకు అప్పగించడం ద్వారా యువతను ప్రోత్సహించినట్లు అవుతుందని స్థానిక శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి అభిప్రాయాన్ని అనుసరిస్తూ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణాన్ని గ్రామానికి చెందిన బాలే బోయిన రవి అన్న యువకుడికి అప్పగించినట్లు ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య తెలిపారు. ఎఫ్‌డిఎఫ్ నిధులు రూ.3లక్షలు మంజూరు కాగా 9వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి శనివారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ఇతోధికంగా సహకరిస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవు తుందన్నారు. గ్రామాలలో యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా వారిని వివిధ రంగాలలో ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ కార్యక్రమాలు ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం మొదటిసారిగా కాపుగల్లు గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను గ్రామ



యువకునికి అప్పగించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తొండపు సతీష్, నాయకులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, నంబూరి సూర్యం, ఉన్నం హనుమంతరావు, బాలోబోయిన రాజు, కోపూరు నరసింహారావు, మల్లెల బ్రహ్మయ్య, రేపూరి వెంకటాచారి, రామారావు, బాలేబోయిన వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టల ఆహ్వాన పత్రికను మంత్రికి అందించిన ధర్మకర్తలు

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**



పట్టణంలోని ప్రధాన రహదారిపై గల కోదండ రామాలయాన్ని పున్నమించి ఈనెల 20న విగ్రహాల ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగా, నాగుబండి రంగనాధులు, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. పునర్ నిర్మితమైన ఆలయానికి విచ్చేసిన మంత్రికి శుక్రవారం ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికారు. ధర్మకర్తలు మంత్రిని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. 16 నుండి 20 వరకు జరిగే ప్రతిష్ట మహోత్సవాలను మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట నిర్వహణ కమిటీ పైడిమర్రి వెంకటనారాయణ, పైడిమర్రి నారాయణరావు, వందిరి సత్యనారాయణ, గరిడేపల్లి లక్ష్మణరావు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, ఎంపీపీ మల్లెల రాణి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చంద్రరావు, నాయకులు వంగవీటి రామారావు, పాండురంగారావు, వెంపటి వెంకటేశ్వరరావు, గరినే శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలి

**మునగాల ప్రభాతవార్త:**

మునగాల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని సుందరయ్య స్మారక భవనం నందు షేక్ సైదా అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదర మెట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఎండిపోయిన పొలాలకు ఎకరానికి రూ.20 వేలు నష్టపరిహారం ఇచ్చి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని



కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, బచ్చలకూర స్వరాజ్యం, వీరబోయిన వెంకన్న, స్టాలిన్ రెడ్డి, జ్యోతి, వెంకటాద్రి, బొల్లా కృష్ణారెడ్డి, మంగయ్య, రామకృష్ణారెడ్డి, అనంతు గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**మునగాల ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన మునగాల బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని పిఎసిఎస్ చైర్మన్ కందిమండ సత్యనారాయణ ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్ని దానాల్లో కల్లా న్నదానం గొప్పదన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వ హించడంతో పాటు సౌకర్యాలు కల్పించడంలో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, కృష్ణ చారి, ఎలుక ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని వెంచర్ నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఐకి వినతి

**మునగాల ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో అనుమతి లేని వెంచర్ ఏర్పాటు చేసి అమ్మకాలు జరుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఐ అంజిరెడ్డికి పత్రం అందించారు. గ్రామానికి చెందిన రాయల కృష్ణ మాట్లాడుతూ.. గ్రామంలో సర్వే నెంబర్ 494, 495లో ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రజలను మోసం చేస్తూ ఎలాంటి హద్దులు ఏర్పాటు చేయకుండా చట్ట విరుద్ధంగా ప్లాట్లు నమ్ముతూ కొనుగోలుదారుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## చల్లూరులో ముగిసిన ఉత్సవాలు

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం చల్లూరు గ్రామంలోని అతి పురాతన దేవాదాయ శాఖ పరిధిలోని మహిమ గల శ్రీ శివ శంకర పార్వతీ పరమేశ్వర కళ్యాణం, బ్రహ్మోత్సవం కార్యక్రమాలు అతనయత వైభవంగా ఘనంగా జరిగాయి. శనివారం వేకు జామున వరకు రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి, ఇతర నిర్వాహకులు కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. మహా రుద్రాభిషేకం కూడా నిర్వహించారు. ఆలయ అర్చకుడు శంకు భద్రప్ప, శంకు ప్రసాద్, మాజీ సర్పంచ్ వంశ వీరారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆధ్వర్యంలో అంగ, రంగవైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూజారి శంకు భద్రప్ప ప్రసాద్ అంతరాచార్యులు చేయగా శ్రీ స్వామివారి అభిషేకం చేసి ఆశీర్వచనం పొందారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు.

## సాగర్ నీటితో చెరువులు నింపాలి

**నడిగూడెం, మార్చి09, ప్రభాతవార్త :**

ప్రభుత్వం సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేసినందున సాగర్ నీటితో చెరువులను నింపి త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని రైతు సంఘం జిల్లా నాయకుడు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. 10 రోజుల పాటు సాగర్ నీరు సరఫరాను కొనసాగిస్తామని ప్రభుత్వం పేర్కొన్న నేపథ్యంలో చెరువులు నింపితే వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా ఉంటుందని అన్నారు. ఇప్పటికే భూగర్భ నీటిమట్టం తగ్గ తుండడంతో బోర్లు, బావుల్లో నీటి మట్టం తగ్గిందని. ప్రజలు త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. అధికారులు ఈ వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా కార్యాచరణ ప్రణాళికను రూపొందించినప్పటికి పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదని అన్నారు. ఇప్పటికే గ్రామాల్లో మిషన్ భగరథ నీరు కూడా సక్రమంగా సరఫరా కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ఎండలు మరింత తీవ్రతరం కానున్నందున సాగర్ నీటితో చెరువులు నింపి త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని కోరారు.

## సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**నడిగూడెం, మార్చి09, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నడిగూడెం ప్రధాన రహదారి నుండి కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయం వరకు రహదారి అధ్వానంగా ఉన్నందున సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలువురు కోరుతున్నారు. నిత్యం ఎంతోమంది సదరు రహదారి గుండా ప్రయాణిస్తుంటారు. గుంటలతో నిండి ఉండడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ఆ రహదారిలో వెలుగు కార్యాలయం ఎమ్మార్సీ భవనం, కస్తూరిభా గాంధీ విద్యాలయం ఉన్నాయి. అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సదరు రహదారి గుండా నిత్యం వెళ్ళి వస్తుంటారు. గుంతలతో నిండి ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని గతంలో అధికారులకు విన్నవించినప్పటికి స్పందన కొరవడింది. అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తున్న నేపథ్యంలో ఈ రహదారిపై కూడా సీసీ రోడ్డు నిర్మించాలని ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు.

## రేషన్‌కార్డులు మంజూరు చేయాలి

**నడిగూడెం, మార్చి09, ప్రభాతవార్త :**

అర్హులైన ఎంతోమంది రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసి ఎదురుచూస్తున్నందున వెంటనే రేషన్‌కార్డులు మంజూరు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. ఎంతోకాలంగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలు పొందాలంటే తెల్ల రేషన్‌కార్డు అవసరం ఉన్నందున వెంటనే ప్రభుత్వం స్పందించి కొత్తరేషన్‌కార్డులు ఇవ్వాలని కోరారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదవారు రేషన్‌బియ్యం కూడా పొందలేకపోతున్నారని అన్నారు. ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చినందున వెంటనే అర్హులను గుర్తించి అందజేయాలని కోరారు.

## బాల ఉగ్ర నరసింహ స్వామిని దర్శించుకున్న వద్దిరాజు దంపతులు

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలోని దూళ్ళ గుట్టపై స్వయంభుగా వెలసిన బాల ఉగ్ర నరసింహ స్వామిని శనివారం రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఎంపీ దంపతులకు ఘన స్వాగతం పలికారు. వద్దిరాజు రవిచంద్ర దంపతులు దేవాలయ అభివృద్ధికై రూ.53వేలు విరాళంగా అందజేశారు.






## బలమైన ప్రతిఘటనోద్యమాలను నిర్మించడమే రవన్నకు నిజమైన నివాళి

నల్లగొండ, మార్చి 09, అర్బన్ ప్రభాతవార్త:- బలమైన ప్రతిఘటనోద్యమాలను నిర్మించడమే రవన్నకు నిజమైన నివాళిలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా నాయకులు ఇందూరి సాగర్ అన్నారు. శనివారం సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి కేంద్ర కమిటీ సభ్యులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి, పీడిత ప్రజల నాయకుడు రాయల సుభాస్ చంద్రబోస్ (రవన్న) ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని శ్రామిక భవనంలో సిపిఐ(ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులుర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఇందూరు సాగర్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్‌లు పాల్గొని మాట్లాడుతూ భూమి విముక్తి కోసం జరిగిన పోరాటంలో రాయల సుభాస్ చంద్రబోస్ (రవన్న) క్రియాశీలకంగా పాల్గొన్నాడని తెలిపారు. భారత విప్లవోద్యమంలో రవన్న పాత్రను మరవులేనిదని తెలిపారు. రవన్న పోరాట స్ఫూర్తితో కేంద్రంలో రాష్టంలో పాలకులు



అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని, మోడీ ఫాసిస్ట్ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని, నూతన రైతు కార్మిక చట్టాలను తిపికొట్టాలని పలిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్ టియూ నాయకులు, పి.వై.ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి చారి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నీలకంఠేశ్వరస్వామి బ్రహ్మోత్సవ వేడుకలు

నల్లగొండ, మార్చి 09, అర్బన్ ప్రభాతవార్త:- మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పట్టణంలోని పానగల్లులో చాయా సోమేశ్వర ఆలయంలో శనివారం శివపార్వతుల కళ్యాణం, ఉదయం అగ్ని గుండాలు అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోత్సనల మధ్య సాంప్రదాయ పద్దతిలో నిర్వహించారు. స్వామివారు కళ్యాణ మహోత్సవానికి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అగ్నిగుండా సందర్భంగా స్వామివారి పల్లకినిమోస్తూ అనేకమంది భక్తులు నిప్పులపై నడిచారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి



చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కిరన్ రెడ్డి, డి.ఎస్.పి శివరాంరెడ్డి, కౌన్సిలర్ బుర్రి రజిత యాదయ్య, ఆలయ మేనేజర్ యాదగిరి, భరత్ రెడ్డి శ్రీనివాస్ శర్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

## డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ, మార్చి 09, అర్బన్ ప్రభాతవార్త:-



ల్యాండ్ రికార్డ్స్ శాఖ 2024 సంవత్సరపు డైరీ, క్యాలెండర్‌ను రాష్ట్ర రోడ్లు భవనాలు సినీ ఫోటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని ఉద్యోగి బలవన్మరణం

డిండి, మార్చి 9,ప్రభాతవార్త

మనస్థాపంతో ఓ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన డిండి మండలంలోని గోనబోయినపల్లిలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి డిండి ఎస్ఐ రాజు,కుటింబికులు అందించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రగడపల్లి కృష్ణయ్య గతంలో రెవెన్యూ శాఖలో విఆర్ఎగా విధులు నిర్వహించేవారు. కాగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఆర్ఎ వ్యవస్థను రద్దు చేసి వారిని వివిధ శాఖలలో డిప్యూటేషన్‌పై పంపించిన విషయం విదితమే. అందులో భాగంగా కృష్ణయ్యను ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు బదిలీ చేయగా అందులో విధులను నిర్వహిస్తున్నారు. అయితే గ్రామంలో కృష్ణయ్య కులానికి సంబంధించి ఒక్కడే ఉద్యోగం చేస్తున్నాడని అనడంతో మనస్థాపం చెంది ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈమేరకు మృతుని పెద్దకుమారుడు పెద్దులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

# కమనీయం శివపార్వతుల కల్యాణం...





### హాజరైన మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్

కట్టంగూర్, మార్చి 9, ప్రభాతవార్త

మండలకేంద్రంలో వేంచేసియున్న శ్రీఉమా నాగలింగేశ్వరస్వామి ఆలయం ప్రజల, శివభక్తుల, శివనామ స్మరణంతో ఆలయం మారుమ్రోగింది. శుక్రవారం మహాశివరాత్రిని పురస్కరించుకొని శ్రీ ఉమానాగలింగేశ్వరస్వామి ఆలయలో మహా శివరాత్రిని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈకళ్యాణమహోత్సవంలో భాగంగా గత రెండు రోజుల నుంచి సన్నాయి. మేళం చప్పుల్లతో ప్రజలు,భక్తులు,కోలాట బృందాలతో,భక్త భజన మండలి,ఆలయ కమిటీ సబ్యులతో విగ్రహాలను మోస్తూ స్వామివారి జోడుసేవ. ఎదుర్కోలు కార్యక్రమాన్ని భక్తులు, నిర్వహుకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఐదు గంటల నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు మధ్యాహ్నం వరకు గర్భగుడిలో స్వామివారికి అభిషేకం. పూజల్లో పాల్గొని విఘ్నేశ్వరుడు. నాగదేవతల దర్శనంతో పాటు శివలింగానికి పంచామృతాలతో అభిషేకించి, విభూది పూసి, పూలు, వండ్లు సమర్పించుకుని మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అవరణలోని నవగ్రహాల విగ్రహాలను దర్శించుకున్నారు.రాత్రి కళ్యాణ మండపంలో పురోహితులు వేదమంత్రాల మధ్య శివపార్వతుల కళ్యాణమహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈకల్యాణోత్సవానికి ముందు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్, ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య దంపతులు, ఆలయ శాశ్వత చైర్మన్ రేణికుంట్ల ఉపేందర్‌శ్రీదేవి దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ ఎర్కల శ్రీనివాస్‌గౌడ్, కట్టంగూర్ ప్రధాన అర్చకులు రుద్రభట్ల యుగంధర్ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు శివప్రసాద్ శర్మ, అర్చకులు గట్టు సురేష్ కుమార్‌శర్మ, విక్రమ్‌శర్మ, నర్సింహా చారి ,రుద్రభట్ల యుగేంద్రశర్మ,బ్రహ్మం, కమిటీ సభ్యులు చెరుకు నాగరాజు, పగిళ్ల యాదయ్య, కానుగు విజయ వెంకన్నగౌడ్, గుండు రాములు, పోగుల రాజేందర్, పోలగోని శంకర్,ఐతగోని మల్లికార్జున్, బిజెపి మండలపార్టీ అధ్యక్షులు పబ్బు వెంకన్న గౌడ్, బిజెపి జిల్లా నాయకులు కోమటి భాస్కర్, ఒరుగంటి హరిబాబు, బొడ్డుపల్లి ఆంజనేయులు, సాయిమణికంఠ దేవాలయం చైర్మన్ పోగుల నర్సింహా, కడవేరు మల్లిఖార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు, నల్ల పాండరి,గంజి వెంకన్న, రెడ్డిపల్లి సైదులు, సుంకరబోయిన గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మోతిలాల్ నాయక్

### నియామక పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ, మార్చి ౦౯,ప్రభాతవార్త:** యువజన కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా దేవరకొండ మండలం గిరిజా నగర్ తండాకు చెదిన సీనియర్ నాయకుడు నేనావత్ మోతిలాల్ నాయక్ ఎంపికయ్యారు. ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శుక్రవారం పట్టణంలో క్యాంప్ కార్యాలయంలో ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేసినట్లు శనివారం మోతిలాల్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్తానని పార్టీ బలోపేతం కొరకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్రరామ్ సింగ్ నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మార్చి 9 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# మార్కండేయ జాతర ప్రారంభం

చండూరు,9మార్చి,(ప్రభాతవార్త): చండూరు మున్సిపాలిటీలో మార్కండేయ జాతర ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు శనివారం జాతర కరపత్రాన్ని ఆవిష్కరించారు. మార్కండేయ స్వామి 75వ వార్షిక బ్రహ్మోత్సవాలను వెంకటేశ్వర దేవాలయ కమిటీ,మార్కండేయ భజన కమిటీ ఐదు రోజులపాటు జాతర ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ నెల 14 గురువారం మొదలుకొని 18వ తేదీ సోమవారం వరకు ఈ బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.14న సాయంత్రం 7 గంటలకు పార్వతి పరమేశ్వరుల కళ్యాణం జరుగుతుంది. 15 శుక్రవారం ఉదయం హోమం,బలిహరణ కార్యక్రమం, సాయంత్రం 5 గంటలకు పంచసప్తమి మహిళలతో కుంకుమార్చన,రాత్రి 7గంటలకు నందీశ్వర సేవ,హోమము,తీర్థ ప్రసాద వినియోగం జరుతుందని తెలిపారు.16వ తారీఖు శనివారం ఉదయం 9గంటలకు హోమము, 10గంటలకు గాయత్రి యజ్ఞం,పంచసప్తమి మహిళలతో నిర్వహించ బడుతుందని, 17న ఆదివారం ఉదయం పార్వతీ పరమేశ్వర్లు విమాన రథోత్సవం, సాయంత్రం 4గంటలకు పూర్ణాహుతి తీర్థ ప్రసాద వితరణ ఉంటుంది.18వ తారీఖు సోమవారం 5గంటలకు అగ్నిగుండాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆలయ అర్చకులు చిరువెళ్లి హరికిషన్ శర్మ సిద్ధాంతి, ప్రవీణ్ శర్మ,అజయ్ శర్మ,మార్కండేయ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు గుర్రం సత్యనారాయణలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆలయ కమిటీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కండేయ దేవాలయ,వెంకటేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు,భజన బృందం,చండూరు మున్సిపాలిటీ ప్రజలు పాల్గొన్నారు.






## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

మర్రిగూడ, మార్చి 09, (ప్రభాతవార్త :- మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన పోలే రాములమ్మ శనివారం నాడు మృతి చెందింది. నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెం జైపాల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ నాయకులు కూడా ఉన్నారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా అనిల్‌కుమార్

## నియామకపత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే బాలునాయక్



డిండి,మార్చి 9,(ప్రభాతవార్త యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా కార్యదర్శిగా డిండి మండలం గోనబోయినపల్లి గ్రామానికి చెందిన పెరుమాళ్ళ అనిల్ కుమార్‌ను నియమించారు. ఈమేరకు శనివారం ఆయనకు నియామక పత్రాన్ని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అందజేశారు. ఈసందర్భంగా పెరుమాళ్ళ అనిల్‌కుమార్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా కార్యదర్శిగా నియమించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియమానికి సహకరించిన డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డికి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావుకి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీబద్దెల శ్రీనివాస్‌యాదవ్‌కి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూలూరి ధనలక్ష్మి బాలనారాయణగౌడ్‌కి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నలగొండ పార్లమెంట్ ఇంచార్జ్ కొర్ర రామ్‌సింగ్‌నాయక్‌కి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మీతిరుపతికి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజా రమేష్‌యాదవ్‌కి, దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణకి, మరియు నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేరడుగొమ్ము మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పాపానాయక్,జరుపుల తిరుపతి, యువ నాయకులు వరిమల్ల మల్లేష్, బద్దెల మహేందర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, యువజన కాంగ్రెస్ చందంపేట మండలం అధ్యక్షులు రామావత్ సాయి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకంలో జర్నలిస్టులకు అవకాశం కల్పించాలి

### - మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి జర్నలిస్టుల వినతి



హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 9 (ప్రభాతవార్త హుజూర్‌నగర్‌లో పని చేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్‌లకు ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ శనివారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని ఫణిగిరి మోడల్ కాలనీ వద్ద ప్రభుత్వ జర్నలిస్ట్‌లకు కేటాయించిన ఇండ్ల స్థలాలలో ఇండ్లునిర్మించుకోనుటకు రూ.5లక్షలు మంజూరు చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో హుజూర్‌నగర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ సంఘంనాయకులు పాల్గొన్నారు.

# కీతవారిగూడెంలో ఘనంగా కళ్యాణ శోభయాత్ర





### -కనులపండుగగా పార్వతిపరమేశ్వరల కళ్యాణం

గరిడేపల్లి, మార్చి 9 (ప్రభాతవార్త మండలంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పార్వతిపరమేశ్వరుని కళ్యాణం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. దేవాలయాల్లో రాత్రి మొత్తం జాగారం నిర్వహించారు. స్వామివారి కళ్యాణం అనంతరం శనివారం శోభయాత్ర నిర్వహించారు. మండలంలోని గరిడేపల్లి, కీతవారిగూడెం, పొనుగోడు గ్రామాల్లో స్వామివారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. కీతవారిగూడెం పార్వతి రామలింగేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కళ్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. శివరాత్రి సందర్భంగా ఆలయాన్ని దేదీప్యమానంగా తీర్చిదిద్దారు. రంగురంగు విద్యుత్ దీపాలతో అలంకరించారు. శనివారం రాత్రి కీతవారిగూడెం పురవీధులలో కళ్యాణమూర్తుల విగ్రహాలను ఊరేగిస్తు శోభయాత్ర నిర్వహించారు. ఈశోభ యాత్రలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరామభద్రశర్మ నేతృత్వంలో ఆలయ పూజారులు కార్యక్రమాలు నిర్వహించారు.

## మహిళ సాధికారతతోనే సమాజ పురోభివృద్ధి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 9 (ప్రభాతవార్త



మహిళ సాధికారతతోనే సమాజ పురోభివృద్ధి సాధ్యమని హుజూర్‌నగర్ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరవరం గ్రామపంచాయితీలో వివిధ పదవుల్లో అధికార బాధ్యతలు ఉన్న పలువురు మహిళలను సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూశాస్త్ర సాంకేతిక రంగాలలో వచ్చిన మార్పుల వలన నేడు మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుకు సాగుతున్నా రన్నారు. చట్టసభల్లో సైతం మహిళల ప్రాధాన్యత పెరిగిందన్నారు. వివక్షత లేని సమాజంతో మహిళలను గౌరవిస్తూ ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి సింగతల సైదమ్మ ఆదినారాయణరెడ్డి, కార్యదర్శి నిమ్మల కవిత, విబికె కందుల సైదమ్మలతోపాటు అంగన్‌వాడీ సిబ్బంది విజయలక్ష్మి, అరుణ, వెంకటలక్ష్మి, ఆశ కార్యకర్తలు ధనమ్మ, స్వరూప, పంచాయితీ సిబ్బంది నాగమణిలను శాలువాతో సత్కరించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ వార్డ్ మెంబర్ ఆంజనేయులు, గ్రామపంచాయితీ సిబ్బంది శ్రీను, వీరారెడ్డి, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమం

పాలకవీడు మార్చి 9 (ప్రభాతవార్త గుడుగుంట్లపాలెంలోని శ్రీపార్వతి రామలింగేశ్వరస్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ బూషిపల్లి వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ శ్రీకాకుళం సైదాచారి, మాజీ సర్పంచ్ కిష్టపాటి అంజిరెడ్డి, వెంకటరెడ్డి, కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో రాత్రి శ్రీపార్వతి పరమేశ్వరుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.



సుమారు 5వేల మంది భక్తులు అన్నదానానికి హాజరుకావడ ం విశేషం.

## అర్థం చేసుకునే నేర్పు..అంతులేని సహనానికి ప్రతీక మహిళ

నార్కట్‌పల్లి, మార్చి 9 ప్రభాతవార్త

అర్థం చేసుకునే నేర్పు, అంతులేని సహనం, ఏదైనా సాధించగలిగే మనోబలం, గుండెలో దాచుకునే ఔదార్యం వంటి ఉత్తమ గుణాలకు ప్రతీక మహిళలు అని నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా॥టి.జి.లింగం గౌడ్ అన్నారు.శనివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి సమాజంలో వారి ప్రాముఖ్యతను వివరించారు.గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జహని, మహిళా ఉపాధ్యాయినులు,వివిధ డిపార్ట్‌మెంట్లలో విధులు నిర్వహిస్తున్న మహిళలతో కేక్ కట్ చేయించి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. తమ శ్రమను గుర్తిస్తూ ప్రతి మహిళా సిబ్బందిని సన్మా నించడం పట్ల వారు



నేస్తం సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఆసరా సంస్థ ఫౌండర్ మేడి హరికృష్ణ, నేస్తం ఈసీ సభ్యులు నాగచారి, బండారు రాజ్యలక్ష్మి, రాంబాబు,షణ్ముఖచారి, దైద నాగరాజు, జక్కలి రాజశేఖర్, కొయ్యడ నర్మద , ఏటిపి విద్యాసాగర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




## నేడు చిట్యాల మండలంలో ఎమ్మెల్యే వీరేశం పర్యటన

చిట్యాల రూరల్, మార్చి 09,(ప్రభాతవార్త):

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, వెలిమినేడు, పేరేపల్లి, వెంబావి, తాళ్ళవెల్లంల, నేరడ గ్రామాలలో ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నర్సింహ్మా, మాజీ ఏఎంసి చైర్మన్ కాటం వెంకటేశం శనివారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు గుండ్రాంపల్లి ,3.30 వెలిమినేడు, 4 గంటలకు పేరేపల్లి, 4.30 గంటలకు వెంబావి, 5 గంటలకు తాళ్ళవెల్లంల, 6 గంటలకు నేరడ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి, మార్చి 09, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పచ్చల పార్వతీ సోమేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా పూజా కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణీ పుష్పక్క హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు కేతేపల్లి మండల ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్, మండల పార్టీ అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, ఇనుపాముల ఎంపిటిసి బొజ్జ సుందర్, దేవాలయ చైర్మన్ మండల సీనియర్‌నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న దైద రవీందర్

**కేతేపల్లి, మార్చి 09, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలం భీమారం గ్రామంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ పాల్గొని భక్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. వీరితో పాటు ఎంపిటిసి బడుగుల రవీందర్, గ్రామశాఖ అధ్యక్షులు రామకృష్ణ మాజీ సర్పంచి నరేందర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జగన్ జగదీష్, శ్రీను, బ్రహ్మచారిభరత్, బాలరాజు కీసర శ్రీను నగేష్ మట్టిపల్లి వీరయ్య సందీప్ వేణు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## మారోజు చంద్రమౌళి ప్రథమ వర్ధంతి వేడుకలు

నకిరేకల్,మార్చి 9,ప్రభాతవార్త:-

నగరంలోని నకిరేకల్ ఎస్ఆర్ భవనంలో కామ్రేడ్ మారోజు చంద్రమౌళి ప్రథమ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మరియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ కామ్రేడ్ మారోజు చంద్రమౌళి శాలిగౌరారం మండలం గురుజాల గ్రామవాసి వీరి కుటుంబం మొదటి నుండి కమ్యూనిస్టు కుటుంబం ఇతని తండ్రి నీటి సంఘం చైర్మన్ కొనసాగినాడు.కామ్రేడ్ చంద్రమౌళి 2001 నుండి 2006 వరకు గురుజాల ఎంపిటిసి 2002 నుండి వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడిగా 2007లో భూపోరాటాల సమయంలో పేదల ఇండ్లు ఇళ్ళ స్థలాల కోసం అనేక పోరాటాలు చేసినాడు.ఉపాధి కూలీల కోసం వేతనాలు పెరగాలని ఆ ప్రాంతంలో దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా అనేకపోరాటాలు చేసినాడు తన జీవితం మొత్తం పేదల ప్రజల కోసం అంకితమైనాడు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మర్రి వెంకయ్య,మాజీఎంపిటిసి ఒంటెపాక కృష్ణ,సిఐటియు నాయకులు సాకుంట్ల నరసింహ, మాజీ జిల్లా పిఎన్ఎం అధ్యక్షులు ఆదిమల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పౌరులుగా వృద్ధిచెందాలి

నార్కట్‌పల్లి, మార్చి 9 ప్రభాతవార్త



ఉత్తమ భవిష్యత్తుకు పదవ తరగతి ఎంతో కీలకమైనది కావున ఈ నెల 18 నుండి నిర్వహించబోయే పదవతరగతి పరీక్షలలో అత్యధిక జీపిఏ సాధించి మంచి భవిష్యత్తులు బాటలు వేసుకుని ఉత్తమ పౌరులుగా వృద్ధి చెందాలని నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా॥టి.జి.లింగంగౌడ్ అన్నారు.శనివారం స్థానిక మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ జహని సమక్షంలో ఆసరా సంస్థ ఫౌండర్ మేడి హరికృష్ణ మరియు సంస్థ సభ్యులతో కలిసి పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు,పెన్సిళ్ళను అందజేసి మాట్లాడారు.పదవ తరగతి పరీక్షలలో 10 జిపిఏ సాధించిన వారికి మంచి బహుమతులు అందజేస్తామని వారు తెలిపారు.కార్యక్రమంలో సంస్థ ఈసి సభ్యులు బండారు రాజ్యలక్ష్మి,రాంబాబు,షణ్ముఖచారి, దైద నాగరాజు, జక్కలి రాజశేఖర్, కొయ్యడ నర్మద, ఏటిపి విద్యాసాగర్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్‌కు సన్మానం

చిట్యాల, మార్చి 09, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్‌ను శుక్రవారం రాత్రి శివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక శివాలయంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణానికి హాజరైన సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ దేవదేవుని ఆశీస్సులు ప్రజలందరి మీద ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాయల కమిటీ చైర్మన్ రంగా వెంకటేశ్వర్లు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు పున్నం లక్ష్మయ్య గౌడ్, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, బిజెపి నాయకులు జయరావు రామకృష్ణ, గంజి గోవర్ధన, మాస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలి

నార్కట్‌పల్లి, మార్చి 9 ప్రభాతవార్త



క్షేత్రస్థాయిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి వారికి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రెస్ అకాడమీ చైర్మన్ కల్లుకొలను శ్రీనివాస్ రెడ్డిని మండ ల జర్నలిస్టులు కోరారు. ఇటీవలి రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.దీనిపై హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను ఘనంగా సన్మానించి పాత్రికేయుల సమస్యల పరిష్కారదిశగా కృషి చేయాలని వారు కోరారు.కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు సాదత్ అలీ, శివశంకర్, పల్లె తిరుమల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ అమృతారెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్‌కు శుభాకాంక్షలు

నార్కట్‌పల్లి, మార్చి 9 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమించబడిన కల్లుకొలను శ్రీనివాస్ రెడ్డి తన స్వగ్రామమైన మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి విచ్చేయగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు నార్కట్‌పల్లి ఎంపిటిసి -3 పాశం శ్రీనివాస్ రెడ్డి మరికొందరు నాయకులతో కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు అమ్మనబోలు ఎంపిటిసి కొంపల్లి సైదులు, పలువురు ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మండల పూజా మహాకుంభ సంప్రోక్షణ

**నార్కట్‌పల్లి, మార్చి 9 ప్రభాతవార్త:**



మండలంలోని మాండ్ర చిన్న తుమ్మలగూడెం కక్కిరేణి గ్రామాల పరిధిలోని స్వర్ణగిరి శ్రీ పట్టాభి రామాలయంలో ఈ నెల 14 వేద పండితులు కారంపూడి నర్సింహ్మా చార్యుల ఆధ్వర్యంలో నిర్వ హించనున్న నూతన విమాన గోపురం , ధ్వజస్తంభ ప్రతిష్ఠ మండల పూజా మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్మాణకర్త శ్రీరామదాసు సేవా సమితి అధ్యక్షుడు ఉండ్రలింగారెడ్డి భాగ్యమ్మలు కోరారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కూడా కలదని వారు తెలిపారు.

# యాదగిరీషుని వార్షిక బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు !






- ఈ నెల 11 నుండి 21 వరకు మహాక్రతువులు
- వివిధ అలంకారాల్లో దర్శమివ్వనున్న లక్ష్మీనరసింహస్వామివారు
- ప్రత్యేక ఏర్పాట్లకు సన్నద్ధమైన అధికారులు
- నూతన ప్రభుత్వ హయాంలో మరింత మెరుగ్గా జరిగేందుకు కసరత్తులు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్టపై వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల తేదీలు దేవస్థాన వైదిక కమిటీ ఖరారు చేసింది. ఈ సందర్భంగా జరిగే వివరాలు వెల్లడించింది. ఈ బ్రహ్మోత్సవాలు ఫాల్గుణ శుద్ధ పాడ్యమి సోమవారం అనగా ఈ నెల 11వ తేదీ నుండి ఫాల్గుణ శుద్ధ ద్వాదశి గురువారం అనగా ఈ నెల 21వ తేదీ వరకు జరగనున్నాయి. శ్రీస్వామి వారు బ్రహ్మోత్సవాల్లో వివిద అవతారాలలో భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదించనున్నారు. ఈ మేరకు వైదిక కమిటీ తెలిపిన వివరాల ప్రకారం ..*

ఈ నెల 11వ తేదీన సోమవారం ఫాల్గుణ శుద్ధ పాడ్యమిని పురస్కరించుకుని ఉదయం 10 గంటలకు శ్రీవిశ్వక్సేన ఆరాధన, స్వస్తివాచనము, రక్షాబంధనం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. .. సాయంత్రం 6.30 గంటలకు మృత్స ంగ్రహణము, అంకురారోపణము జరపనున్నారు. ఈ నెల 12వ తేదీ మంగళవారం ఫాల్గుణ శుద్ధ విదియను పురస్కరించుకుని ఉదయం 8 గంటలకు అగ్నిప్రతిష్ట, ఉదయం 11 గంటలు ధ్వజారోహణము, సాయంత్రం 6.30 గంటలకు భేరీపూజ, దేవతాహ్వానము, హవనం, ఈ నెల 13వ తేదీన బుధవారం ఫాల్గుణ శుద్ధ తదియను పురస్కరించుకుని ఉదయం 9 గంటలకు మత్స్యావతార అలంకార సేవ, వేదపారాయణములు ప్రారంభం నిర్వహించనున్నారు. రాత్రి 7 గంటలకు శ్రీస్వామి వారి మత్స్యావతారంలో శేష వాహనంపై ఆశీనులు అయ్యి తిరువీధి సేవ ద్వారా భక్తులను ఆశీర్వదించనున్నారు. అదేవిధంగా ఈ నెల 14వ తేదీన గురువారం ఫాల్గుణ శుద్ధ చవితి -పంచమిని పురస్కరించుకుని ఉదయం 9 గంటలకు వటపత్రవాయి అలంకార సేవ, రాత్రి 7 గంటలకు హంసవాహన అలంకార సేవ నిర్వహించనున్నారు. ఈ నెల 15వ తేదీన శుక్రవారం ఫాల్గుణ శుద్ధ షష్టిని పురస్కరించుకుని ఉదయం 9 గంటలకు శ్రీకృష్ణాలంకారం (మురళీ కృష్ణుడు) సేవ, రాత్రి 7 గంటలకు పొన్న వాహన సేవ జరపనున్నారు. ఈ నెల 16వ తేదీ శనివారం ఫాల్గుణ శుద్ద సప్తమిని పురస్కరించుకుని ఉదయం 9 గంటలకు గోవర్ధనగిరిధారి అలంకార సేవ, రాత్రి 7 గంటలకు సింహ వాహన సేవ, ఈ నెల 17వ తేదీ ఆదివారం ఫాల్గుణ శుద్ద అష్టమిని పురస్కరించుకుని ఉదయం 9 గంటలకు జగన్మోహిని అలంకార సేవ, రాత్రి 8.45 గంటలకు అశ్వవాహన సేవ, శ్రీస్వామి వారి ఎదుర్కోలు ఉత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ నెల 18వ తేదీన సోమవారం ఫాల్గుణ శుద్ద నవమిని పురస్కరించి ఉదయం 9 గంటలకు శ్రీరామ అలంకారంలో దర్శనమివ్వనున్నారు. శ్రీరామాలంకరణలో ఉన్న స్వామి వారికి హనుమంత వాహన సేవ జరగనుంది. రాత్రి 8.45 గంటల నుండి గజవాహన సేవ శ్రీస్వామి వారి కళ్యాణ మహోత్సవం జరగనుంది. ఈ నెల 19వ తేదీన మంగళవారం ఫాల్గుణ శుద్ద దశమిని పురస్కరించుకుని ఉదయం 9 గంటలకు శ్రీమహావిష్ణు అలంకారంలో స్వామి వారు దర్శనమివ్వగా గరుఢ వాహన సేవ జరగనుంది. రాత్రి 8.45 గంటల నుంది దివ్యవిమాన రథోత్సవ కార్యక్రమాన్ని వైభవోపేతంగా జరపనున్నారు. అదేవిదంగా ఈ నెల 20వ బుధవారం ఫాల్గుణ శుద్ద ఏకాదశిని పురస్కరించుకుని ఉదయం 10 గంటలకు మహాపూర్ణాహుతి, చక్రతీర్థం, సాయంత్రం 7 గంటలకు శ్రీపుష్పయాగం, దేవతోద్వాసన, దోపు ఉత్సవం నిర్వహించనున్నారు. ఈ నెల 21వ తేదీన గురువారం ఫాల్గుణ శుద్ధ ద్వాదశిని పురస్కరించుకుని ఉదయం 10 గంటలకు శ్రీస్వామి వారికి అష్టోత్తర శతఘటాభిషేకం, రాత్రి 9 గంటలకు శ్రీస్వామి వారి శృంగార



డోలోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. దీంతో ఉత్సవాలు సమాప్తి అవ్వనున్నాయి.



ఈ నెల 17,18,19వ తేదీలలో శ్రీస్వామి వారి సాయంకాలం అలంకరణ సేవ రాత్రి 8 గంటలకు ప్రారంభించబడునని వైదిక కమిటీ వివరించింది. ఉత్సవాలు నిర్వహణ సందర్భంగా ఈ నెల 11వ తేదీ నుండి 21వ తేదీ వరకు శ్రీస్వామి వారికి భక్తులచే జరిపించే కళ్యాణాలు, బ్రహ్మోత్సవాలు, సుదర్శన నారసింహ హోమములు, సాయంత్రము జోడు సేవలు జరిపించబడవని, భక్తులు గమనించాలని తెలియజేశారు. బ్రహ్మోత్సవముల సందర్భంగా శ్రీస్వామి వారి రాత్రి నివేదిన అర్చన, తదుపరి 8.15 నిమిషాల నుండి 9 గంటల వరకు బలిహరణ /ఆరగింపు సేవలు జరిపించబడునని వెల్లడించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రాత్రి 7 గంటలకు అలంకార సేవలు, సర్వదర్శనములు ప్రారంభించబడునని, రాత్రి 10 గంటలకు శయనోత్సవ సేవ తదుపది ద్వారా బంధనము జరగనుందని, 17,18,19 తేదీలలో భక్తులచే జరిపించబడు అర్చనలు, భోగములు జరిపించబడునని తెలియజేశారు. ఈ నెల 20,21వ తేదీలలో భక్తులచే జరిపించబడు అభిషేకాలు, అర్చనలు జరిపించబడవని భక్తులు గమనించాల్సిందిగా పేర్కొన్నారు.

## ప్రత్యేక ఏర్పాట్లకు సన్నద్ధమైన అధికారులు

ఈ నెల 11వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరిగే శ్రీస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో మహోత్సవాలను దిగ్విజయం చేసేందుకు కంకణబద్ధులయ్యారు. ఈ మేరకు పలు సామాజిక మాధ్యమాల్లో, పట్టణ పరిసర ప్రాంతాలతో పాటు రాష్ట్ర ప్రధాన కూడళ్ళల్లో ప్లెక్సీల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టారు. వేసవి ఎండల తీవ్రత వలన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా భక్తులందరికి శీఘ్ర దర్శనం కలిగిలా దేవస్థాన గుట్లపై చలువ పందిళ్ళు వేసేందుకు తగిన కసరత్తులు చేస్తున్నారు.

## నూతన ప్రభుత్వ హయాంలో మరింత మెరుగ్గా జరిగేందుకు కసరత్తులు

నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వంలో మొట్ట మొదటిసారి జరిగే బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వ విఫ్, ఆలేరు శాసనసభ్యుడు బీర్ల అయిలయ్య తగు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం వలన యాదగిరిగుట్టకు ఈ సారి భక్తుల రద్దీ పెరిగిందనే చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో శ్రీస్వామి వారి హుండీ ఆదాయం కూడా అనూహ్యంగా పెరుగుతూ వస్తోంది. కాగా అధిక సంఖ్యలో భక్తులు యాదగిరీషుని దర్శనార్థం వస్తున్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా దేవస్థాన కార్యనిర్వహణాధికారికి పలు సూచనలను సైతం ఇస్తున్నారు. కావాల్సిన సదుపాయాలపై నివేదికను సైతం తెప్పించుకున్నట్లు వినికిడి. నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సమర్పించి తగు నిధులు తీసుకువచ్చే ప్రయత్నంలో ఉన్నారని సమాచారం. ఏది ఏమైనా ఈ సారి జరిగే బ్రహ్మోత్సవాలకు ప్రభుత్వం తన మార్క్ చూపించి భక్తుల వద్ద నుండి మన్ననలు పొందే ప్రయత్నంలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

---

### పల్లె గొంతు ఎండుతుంది...

# దాహం తీర్చే నాధుడేడి..?

**..అడుగంటుతున్న భూగర్భజలాలు, ఆంధోళనలో పల్లె ప్రజలు**

**త్రిపురారం, 9మార్చి, ప్రభాతవార్త:** మండలంలోని చాలా గ్రామాలలో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటడంతో తాగునీటి సమస్య తీవ్రంగా నెలకొన్నది. వ్యవసాయ అవసరాలకోసం ఇప్పడి ముబ్బడిగా వేస్తున్న బోర్లతో అటు పంట పొలాలను కాపాడుకోలేక, పల్లెల్లో నీటి వనరులకు నీటీ లభ్యత లేకపోవడంతో ప్రజలు కిలోమీటర్ల దూరంలో ఉన్న వ్యవసాయ బోర్లను ఆశ్రయిస్తున్నారు. మండలంలోని 32 గ్రామ పంచాయతీలలో మిషన్ భగీరథ విభాగం ఆధ్వర్యంలో సుమారు 120 కిలోమీటర్ల మీద 18 కోట్ల వ్యయంతో నిర్మించిన పైప్‌లైన్ ద్వారా 67 ఆవాస ప్రాంతాలలో ఏర్పాటు చేసిన 65 వాటర్ ట్యాంకులకు నీరు అందిస్తున్నప్పటికీ, గ్రామాలలో అంతర్గత పైపులైన్ లీకేజి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు వాటిని సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నట్లు పలువురు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇవే కాక గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుమారు 250 చేతి పంపులు, టుమారో 180 స్కీం బోర్లలో సుమారు 75శాతం భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో సాగునీటికి గ్రామాలలో కటకటలు ఎదుర్కొంటున్నారు. గ్రామాలలో ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను చర్యలు సత్ఫలితాలను ఇవ్వడంలేదనే విమర్శలు వినవస్తున్నాయి. ప్రత్యేక అధికారులకు ఇప్పటివరకు తాగు నీటి వనరుల నిర్వహణకు ఎలాంటి నిధులు కేటాయించకపోవడంతో పాటు ఇతర అవసరాల వినియోగం, చెక్ పవర్ ఇవ్వకపోవడంతో వారు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోతున్నట్లు పలువురు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకర్‌ను నింపేందుకు అవసరమైన నీరు



లభించడంలేదనేది బహిరంగ రహస్యం. గత 30ఏళ్లలో ఇంత తీవ్ర మంచినీటి ఎద్దడి సమస్య ఎదుర్కోలేదని పలువురు పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సరఫరా నిర్వహణ వ్యవస్థ స్థానిక పంచాయతీలో చూసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బోడ మోహన్‌గాంధీ తెలిపారు.

# సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం అందించేందుకు న్యాయవాదులు కృషి చేయాలి

**హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 9 ప్రభాతవార్త :** సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం అందించేందుకు న్యాయవాదులు కృషి చేయాలని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్య క్రమంలో స్థానిక న్యాయవాదులు మంత్రిని గజమాల, బొకేలు, శాలువాలు, పూలదండలతో ఘనంగా సత్కరించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సంగ్రామంలో, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో న్యాయవాదులు చేసిన కృషి, పోరాటం ఈ సమాజం ఎప్పటికీ మరువలేనిదన్నారు. హుజూర్‌నగర్‌కు జిల్లా న్యాయస్థానం మంజూరై కార్యకలాపాలు కొనసాగుతున్నందున, ఇక్కడ కోర్టుల సంఖ్య గణనీయంగా పెరిగినందున ఆధునిక వసతులతో నూతన కోర్టు భవనాన్ని నిర్మించడం, న్యాయమూర్తుల కొరకు నివాస గృహాలు నిర్మించడానికి ఇండ్ల స్థలం కావాలంటూ న్యాయవాదుల పక్షాన బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి కోరినందున హుజూర్‌నగర్‌లో గలప్రభుత్వ భూమిలో ఐదు ఎకరాల స్థలాన్ని కోర్టుకు అనుకూలమైన ప్రదేశంలో కేటాయించమని సూర్యాపేట జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చామన్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టుతో పాటుగా రాష్ట్రంలోని వివిధ కోర్టులలో ప్రభుత్వ న్యాయవాదులను నియామకం చేయడంలో తాను



కీలకంగా వ్యవహరించానని తెలిపారు. అలాగే హుజూర్‌నగర్‌లోని వివిధ న్యాయస్థానాలలో ప్రభుత్వ న్యాయవాదులను త్వరలోనే నియమించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాను పార్టీపరంగా వివిధ హోదాలలో పనిచేయడం, ఎంపిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేయడం మూలంగా తనకు న్యాయశాఖతో సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయని, న్యాయవాదుల సంక్షేమం కొరకు తన వాదనను వినిపించి న్యాయవాదులకు అన్ని విధాలుగా




వెన్నుదన్నుగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. తననుఇంత ఘనంగా సన్మానించిన స్థానిక న్యా యవాదులను ఎప్పటికీ మరిచిపోలేనని వారికి కృతజ్ఞుడిగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ ్యక్ష, అధికార ప్రతినిధులు సాముల రాంరెడ్డి, కాల్వ శ్రీనివాసరావు, నారపురాజు శ్రీనివాసరావు, అంబటి శ్రీనివాసరెడ్డి, నట్టె సత్యనారాయణ, కుక్కడపు బాలకృష్ణ, మహబూబ్‌నగర్ జిల్లా వినియోగదారుల ఫోరం జిల్లా న్యాయమూర్తి నారపురాజు అనూరాధ, మహిళ న్యాయవాదులు శ్రీనివాసుల రేణుకదేవి, కోలా రమాదేవి, మంత్రిప్రగడ దీపిక, సుంకరి ప్రదీప్తి, ఇతర న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# బడి పాఠ్యపుస్తకాల్లో... బతుకు పాఠాలు

## ప్రాథమిక స్థాయి నుంచే మానవీయత, నైతిక సూత్రాలు

**చిట్యాల రూరల్, మార్చి 09, ప్రభాతవార్త:** రోజురోజుకు సాంకేతికత అభివృద్ధి చెందుతోంది. బుడిబుడి అడుగులు వేసి చిన్నారుల చేతుల్లో సైతం స్మార్ట్ ఫోన్లు కదలాడుతున్నాయి. ఇదే సమయంలో కుటుంబ బంధాలు దూరమై నైతికతను కోల్పోయి ఎంతో మంది పక్కదారులు పడుతున్నారు. కుటుంబంలో పిల్లలు, పెద్దలు ఇలా అందరూ ఒకేచోట ఉన్నా నాలుగు మాటలు మాట్లాడుకోలేని పరిస్థితి. కుటుంబ బంధాలు దూరమై సమాజ పోకడలు అర్ధమవ్వక ఇది క్రమంగా హింసాత్మక ఆలోచనలకు దారి తీస్తోంది. ఇటీవల అభం శుభం తెలియని చిన్నారులను చిదిమేయడం అత్యాచార ఘటనల నేపథ్యంలో ప్రాథమిక స్థాయి నుంచే పిల్లలకు మానవ విలువలను నేర్పాల్సిన అవసరం ఉంది. నైతికత గూర్చి తెలిపే పాఠాలు... బోధించాల్సిన అవశ్యకతపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం...

### ఆరో తరగతి స్నేహం విలువ..



సరైన మంచి మిత్రులు లేకపోవడం, మార్గదర్శనం చేసేవారు లేక ఆకృత్యాలకు పాల్పడుతున్నారు. స్నేహితుల వల్ల కలిగే ప్రయోజనాలను ఆరో తరగతి తెలుగు పాఠ్యపుస్తకంలో స్నేహబంధం పాఠంలో చేర్చారు. మిత్ర లాబానికి సంబందించిన కథలను జీవితానికి అన్వయించి పిల్లల మనస్సులో చొప్పిస్తే మంచి పౌరులుగా ఎదుగుతారు.(

### నీతి పద్యాలు... భవిష్యత్తుకు పునాదులు



అన్ని తరగతుల్లో వేమన, దాశరథి, సుభాషితం, సుమతి, భాస్కర, కుమార, ధర్మపురి నృసింహ, దాశరథి కరుణాపయోనిధీ తదితర శతక పద్యాలతో పాటు అనేక నీతి కథలున్నాయి. నైతిక విలువలు, పరోపకారం, జీవన నైపుణ్యాలు తెలియజేసే అంశాలున్నాయి. వీటిని అర్థమయ్యేలా బోదిస్తే విద్యార్థులు కొంతైనా చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారు.

### కుటుంబ బంధాలు బలపడాలి...

గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. ఒకే చోట అందరూ కలిసి మెలిసి ఉండేవారు. పిల్లలకు తాతయ్యలు, నాయనమ్మ, అమ్మమ్మలతో కలిసి గడిపేవారు. ఆసమయంలో నీతి కథలు, సూక్తులు, పద్యాలు వంటి విషయాలను బోధించేవారు. కుటుంబంలో ఎవరికి కష్టమొచ్చినా అందరూ తమదిగా బావించేవారు. కానీ నేడు అవసరాలు కోసమే తప్ప అప్యాయతను పంచుకునే మాటలు కుటుంబాల్లో కరువయ్యాయి. తల్లి,తండ్రి, పిల్లలు ఒకే ఇంట్లో ఉన్నా మానసికంగా మాత్రం ఎవరికి వారే. చివరకు పిల్లలకు వచ్చే ఫోన్ కాల్స్ తల్లి లేదా తండ్రి కూడా తీయడం లేదంటే వీరి మధ్య దూరం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈవిధానం మారకపోతే పిల్లలు ప్రేమ, మానవ విలువలకు దూరమయ్యే ప్రమాదం ఉంది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పిల్లల మంచి, చెడులపై చర్చించి వారిని మంచి





మార్గంలో నడిపించాలి. కుటుంబ బంధాలు బలపడితే మానసికస్తైర్యం పెరుగుతుంది. కుటుంబ బందాలు ఎలా ఉండాలో మూడో తరగతి ఈవిఎస్ పుస్తకంలో ఫ్యామిటీ అనే పాఠ్యాంశంలో చక్కగా వివరించారు.

### కథలు, గేయాల రూపంలో...



ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థి నైతిక విలువలు అలవర్చుకోవాలనే ఉద్దేశంతో ఒకటి నుంచి పదో తరగతి వరకు ప్రత్యేక పుస్తకాలను రూపొందించారు. విలువల విద్య జీవన నైపుణ్యాలు పేరుతో వీటిని రూపొందించారు. జీవన నైపుణ్యాలు, పెద్దలను గౌరవించడం, శ్రమ విలువ, సేవా, భావం, మహిళల పట్ల గౌరవం, నైతిక విలువలు తదితర విషయాలను ఇందులో పొందుపరిచారు. వీటిని కథలు, ఆటపాటలు, సూక్తులు, సంభాషణ, గేయాలు, నాటక రూపంలో వివరించారు.

### మాధ్యమిక విద్య... మానవ విలువలకు మార్పు..




ఇంటర్మీడియేట్ దశ అన్నింటికి కీలకం. మానసికంగా ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న తరుణమిది. వసతి గృహాల్లో ఉంటూ ర్యాంకులు, మార్కుల ద్యాసలో పడి మానవీయ విలువలను పట్టించుకోవడం లేదు. ఇంటికి వచ్చినప్పుడు అందరితో కలిసి ఉండక, ఒంటరిగాఉంటూ స్మార్ట్‌ఫోన్‌లతో దోస్తీ చేస్తున్నారు. ఫలితంగా చెడు వ్యసనాలకు బానిస కావడం హింసామార్గంలో పయనిస్తూ సమాజానికి భారంగా మారుతున్నారు. విలువలు పెంపొందించేందుకు నైతికత మానవ విలువలుఅనే ప్రత్యేక పుస్తకాన్ని రూపొదించింది. వీటిని అధ్యాపకులు తప్పకుండా ఒకపాఠ్యాంశంగా బోదిస్తే ప్రయోజనకరంగా ఉంటుంది.

### సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేయాలి



**సాగర్ల ముత్తయ్య, పాఠ్య పుస్తక రచయిత**

పిల్లలకు నైతిక విలువలను ఒక పాఠ్యాంశంగా నేర్పాలి. దీనివల్ల ప్రాథమిక స్థాయి నుంచే నైతికంగా ఎదుగుతారు. మన సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేయాలి. మార్కులే భవిష్యత్తు అనే దోరణిలో కాకుండా వీటికి సైతం తగిన ప్రాధాన్యం ఇవ్వాలి.

### తల్లిదండ్రులు పిల్లలతో గడపాలి



**డి. సైదాబాబు, ఎస్ఐ చిట్యాల**

ప్రస్తుత పోటీ ప్రపంచంలో ర్యాంకు, మార్కులే లక్ష్యంగా పిల్లలను బాల్యం నుంచే దూరంగా ఉండే వసతి గృహాలకు పంపిస్తున్నారు. దీనివల్ల కుటుంబ బంధాలు విలువలు, సమాజం పోకడ అవగతం చేసుకోలేకపోతున్నారు. చిన్నవిషయానికి కోపగించుకోవడం లాంటి వాటితో నేర ప్రవృత్తి పెరుగుతోంది. ఇంటికి వచ్చిన రోజుల్లో సైతం చదవాలని ఎక్కువ మార్కుల పేరిట వారితో తల్లిదండ్రులు గడపడం లేదు. దీంతో బావోద్వేగాలను అదుపు చేసుకోలేక హింసకు దారి తీస్తోంది. తల్లిదండ్రులు పిల్లలతో గడిపేందుకు కొంత సమయం వెచ్చించాలి.



# క్రీడాకారులను ప్రోత్సాహించడమే లక్ష్యం

## -బిఆర్ఎస్ అధికారప్రతినిధి శ్రీనివాస్‌యాదవ్

*మిర్యాలగూడ, మార్చి 9 ప్రభాతవార్త*

క్రీడాకారులను ప్రోత్సాహించడమే లక్ష్యంగా 4ఏళ్ల నుండి మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీనగర్‌లో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పట్టణ బిఆర్ఎస్ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జాగరణ చేసే భక్తులకు సౌకర్యంగా ఉండేందుకు ప్రతి ఏడాది శివరాత్రి రోజు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్రీడాకారుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ క్రీడలు ఎంతో దోహదపడుతాయని, క్రీడల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ కోచ్ కావాలి



వెంకన్న, కొండల్‌గౌడ్, దుర్గాచారి, కొత్త శ్రీనివాస్, మల్లేష్, నీరజ, రాజు, ఉపేంద్ర, మోహన్‌రావు, చందన్‌సింగ్, కిట్టూ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# పోషణ పక్షోత్సవాలను విజయవంతం చేయాలి

## -మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత

*మిర్యాలగూడ, మార్చి 9 ప్రభాతవార్త*



ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మార్చి 9 నుండి 23 వరకు పోషణ పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ సిడిపిఓ అర్.మమత శనివారం తెలిపారు. పోషణ పక్షోత్సవ వేడుకలను 3 విభాగాలుగా నిర్వహించాలన్నారు. 1)పోషణ్ భీ,పడాయిబీ(పిబిపిబి), 2) గిరిజ సాంప్రదాయ, ప్రాంతీయ అహార పద్ధతులు, పోషకాహారం, 3) గర్భిణీల అరోగ్యం, శిశు, చిన్న పిల్లల అహార(ఐవైసిఎఫ్)లపై కార్యక్రమాలు చేపట్టాలన్నారు. షెడ్యూల్ ప్రకారం పోషకాహార సూచికలను మెరుగుపర్చడం కోసం ప్రాజెక్ట్ పరిధిలో 'పోషకాహార కేంద్రీకృత' అవగాహనను తీసుకొచ్చి జనచైతన్యం కలిగించాలని, ఎప్పటిలాగే పోషణ్ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అమె వెంట అంగన్‌వాడీ సూపర్‌వైజర్ల రేవతి,మాధవి, నజీమాబేగం, పద్మ, రాధిక, లీలకుమారి, కవితలున్నారు.

# ప్రతిభను వెలికితీసేందుకు పోటీ పరీక్షలు దోహదపడాయి

## చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

*మిర్యాలగూడ, మార్చి 9 ప్రభాతవార్త*



విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీ పరీక్షలు దోహదపడుతాయని నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రఖ్యాత స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, సోషల్ సర్వీస్ అర్గనైజర్ హమీద్‌షేక్ పట్టణస్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్యాల్లిగ్రఫీ పోటీలు నిర్వహించారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి చేతులమీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వేణు, శ్రీపతి శ్రీనివాస్, సోమేష్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో ఆరోగ్యంగా ఉండాలి

## -సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్

*గుండాల ప్రభాతవార్త:*



వేసవి కాలంలో ప్రజలు, ప్రయాణికులు తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు. శనివరాం భువనగిరి జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో తెలంగాణ ఎంఆర్‌పిఎస్ నాయకులు వంగపల్లి శ్రీనివాస్ సహకారంతో ఏర్పాటు చేసిన మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమంను ఆయన ప్రారంభించి, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు, ప్రయాణికులు వేసవికాలంలో ఆరోగ్యాన్ని హాని కలిగించే కూల్ డ్రింక్స్, ఐస్ క్రీం లాంటి వాటి జోలికి వెళ్లకుండా, మంచినీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, ఓఆర్ఎస్ లాంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బస్ స్టేషన్ మేనేజర్ రత్నయ్య, కంట్రోలర్ సుధాకర్ రెడ్డి, వంగపల్లి యువసేన నాయకులు శ్రీధర్, ఆర్టీసీ సిబ్బంది వెంకటేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాలాభివృద్ధి

*మిర్యాలగూడ,మార్చి 9 ప్రభాతవార్త*



కాంగ్రెస్ అధికారంలోకి రావడంతోనే గ్రామాలాభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ గ్రామశాఖ నాయకులు తిప్పన రామిరెడ్డి, మంద సైదులు, రవీందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) సహకారంతో ఎన్అర్ఈజిఎస్ 5లక్షల నిధులు మంజూరు చేసిన సిసి రోడ్డు పనులను గజ్జల నర్సిరెడ్డి, బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, ఇంద్రపల్లి గుర్వయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధికి కాంగ్రెస్ సరిపడా నిధులు విడుదల చేస్తుందని, అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గుర్వారెడ్డి, తిప్పన శివయ్య, సతీష్, కూరాకుల నాగరాజు, గ్రామపంచాయతీ సిబ్బంది జనార్ధన్‌రెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

## నాలుగు తులాల బంగారం అపహారణ

*మిర్యాలగూడ, మార్చి 9 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని హౌజింగ్‌బోర్డుకాలనీలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన సంఘటన శనివారం వెలుగు చూసింది. ఒన్‌టౌన్ సిఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన కసిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈనెల 7న కుటుంబంతో సహా తిరుపతికి వెళ్లారు. దైవ దర్శనం అనంతరం శనివారం ఉదయం ఇంటికి వచ్చే సరికి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి.





ఇంట్లో బీరువా తెరిచిన దొంగలు అందులో దాచి ఉంచిన 4 తులాల బంగారం నగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నల్లగొండ నుండి క్లూస్‌టీమ్, డాగ్‌స్కాడ్ బృందం సభ్యులు అదారాలు సేకరించగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# వైభవంగా శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో అతి పురాతన శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం రాత్రి శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి, లత దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం అభిషేకాలు నిర్వహించి అనంతరం వేద బ్రాహ్మణులు వేద మంత్రోచరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కళ్యాణోత్సవానికి హాజరైన ముఖ్యఅతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్‌బాబు నాయక్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, మాజీ సర్పంచులు బిచ్చు నాయక్, ఓంకార్, నాయకులు సుగ్రీవ చారి, గురు శ్రీశైలం, కృష్ణ, జాగిళ్లపురం సతీస్, దేశ పాండే లక్ష్మి, జూపల్లి గౌరీనాథ్, దండబోయిన బాల మల్లయ్య, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం ఆర్థిక చేయూత

*వలిగొండ ప్రభాతవార్త:*

మండలంలోని మొగిళిపాక గ్రామానికి చెందిన వట్టిపల్లి యాదయ్య గౌడ్ ఆదనారోగ్యంతో మృతి చెందగా అదే గ్రామానికి చెందిన మత్స్యగిరిగుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్‌కుమార్ రెడ్డి యాదయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.



# మహిళలు చదువుకుంటే సమాజ మార్పు సాధ్యం

## పూలన్ టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు

ఆత్మకూర్,9మార్చి,ప్రభాతవార్త:

సమాజంలో మహిళలు చదువుకుంటే వారి కుటుంబ మార్పుతోపాటు వ్యవస్థను మార్చగల శక్తి సామర్థ్యాలు ఉంటాయని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పూలన్ అన్నారు. పాత సూర్యాపేట గ్రామంలో ప్రగతిశీల మహిళ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవం సందర్భంగా సభ సామ ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8ని ప్రకటించి నేటి 114 సంవత్సరాలు అయ్యిందన్నారు. మహిళలపై సాగుతున్న శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా మెరుగైన పరిస్థితులకోసం, కనీస సౌకర్యాలకోసం సమావేశం పెట్టుకునే హక్కుకోసం పురుషులతో సమానంగా యూనియన్‌లో తమకు భాగస్వామ్యం కల్పించాలని, ఓటు హక్కు కావాలని నినదిస్తూ మహిళా కార్మికులు మహత్తరపోరాటాలు చేశారని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే సంబరాలు, ఉత్సవాలు జరుపుకోవడం కాదని ముగ్గుల పోటీలు అంతకంటే కాదని, మార్చి 8 అంటే మహిళల ధిక్కార పతాకం అని




అన్నారు. ఆ పోరాట స్ఫూర్తితో మహిళలపై జరుగుతున్న దాడులు, హింస, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ, అంగన్వాడీ టీచర్ సైదమ్మ, టిపిటిఎఫ్ జిల్లా నాయకులు శుభాస్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, జిల్లా నాయకులు సామ నర్సి రెడ్డి, రేణుక, శైలజ, మమత, పున్నమ్మ, లక్ష్మమ్మ, పద్మ, హైమవతి, లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగార్జున ఉన్నత పాఠశాలలో వీడ్కోలు సంబరాలు

నూతనకల్,9మార్చి,ప్రభాతవార్త:

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధనకోసం నిరంతరం కృషి చేయాలని నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఐఎల్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నాగార్జున ఉన్నత పాఠశాల పదవ తరగతి వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. నైపుణ్యం ఎవరి సొంతం కాదని, దానికి పేదరికం అసలే అడ్డుకాదని అన్నారు. అబ్దుల్ కలాం పేపర్‌బాయ్ నుండి ప్రముఖ శాస్త్రవేత్తగాను, దేశంలో అత్యున్నత పదవి రాష్ట్రపతిగా పదవులను సాధించారని ,అతని జీవితాన్ని నేటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కష్టపడి చదివి పదవ తరగతిలో వార్షిక బోర్డు పరీక్షల్లో 10జిపిఏ సాధించిన ప్రతి విద్యార్థికరి 10వేల రూపాయలు ప్రోత్సాహక బహుమతిగా అందజేస్తామని ప్రకటించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు



పలువురిని అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి, బిక్కి రామన్న రాజేశ్వరి ,యశ్వంత్, వీరన్న, మతిన్, సాంబరాం, శ్రీలత, మౌనిక, రాజేశ్వరి, నవ్య, యాశ్విన్, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

## ఎంపిపి నెమ్మాది భిక్షం

పెన్‌పహాడ్,9మార్చి,ప్రభాతవార్త:

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని ఎంపిపి నెమ్మాది భిక్షం అన్నారు. శనివారం మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో రెండోరోజు కొనసాగుతున్న శ్రీ త్రికుటేశ్వరాలయం వద్ద మహాశివరాత్రి జాతర సందర్భంగా సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి సునిత దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు అన్నదానాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మెన్ సంకరమద్ది సుధీర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ నాతాల జానకి రామ్‌రెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, మాజి



సర్పంచ్ రాయిాలి లక్ష్మి శ్రీనివాస్, నాయకులు సంకరమద్ది నిరంజన్‌రెడ్డి, ముదిరెడ్డి అనిల్‌రెడ్డి, కొండ జానకి రాములు, ఒగ్గు సతీష ్, శ్రవణ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యువకులకు వాలీబాల్ కిట్టును అందజేసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన అనకాపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుగు గుండెబోయిన బాలు యాదవ్ ఆధ్వర్యంలో ములకలపల్లి యువకులకు వాలీబాల్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. క్రీడలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండబోయిన భరత్, రాసాల నవీన్, మల్లెబోయిన మైపాల్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ చిత్రపటానికి మాధురి చంద్ర పాలాభిషేకం

రాజాపేట ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వంట గ్యాస్‌పై మరో రూ.100 తగ్గించి తాను ఎల్లప్పుడూ మహిళా సాధికారిక కోసం కృషి చేస్తుున్నట్లు మరోసారి నిరూపించారంటూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోకి పాలాభిషేకం చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ మహిళా అధ్యక్షురాలు మాధురి చంద్ర శనివారం కృతజ్ఞతలు తెలియజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పట్టణ, జిల్లా, రాష్ట్ర నాయకులతో పాటు ఈ కార్యక్రమంను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆమె ధన్యవాదములు తెలిపారు.



# సూర్యాపేట వార్త

# ఆసక్తికరంగా కొనసాగుతున్న క్రీడలు

పెన్‌పహాడ్,9మార్చి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని నాగులపహాడ్ శ్రీ త్రికుటేశ్వర ఆలయం వద్ద మహాశివరాత్రి పండుగ సందర్భంగా శుక్రవారం ప్రారంభమైన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడలు శనివారం కూడా ఆసక్తికరంగా కొనసాగాయి. ఉమ్మడి జిల్లాలోని నలుమూలలనుండి 20టీంలు విచ్చేసినట్లు క్రీడా నిర్వాహకులు తెలిపారు. ఈ వాలీబాల్ క్రీడలు ముగిసాయి. మొదటి బహుమతి కోదాడ టీం కైవసం చేసుకున్నట్లు ఆలయ ఉత్సవ కమిట నిర్వాహకులు తెలిపారు. ఈ జాతర ఉత్సవాలు ఈ నెల 11 వరకు నిర్వహిస్తుండగా, నేడు ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డి, మహిళా కోలాటాల పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి చైర్మెన్ సంకరమద్ది సుధీర్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు సంకరమద్ది దామోదర్‌రెడ్డి, శ్రవణ్ రెడ్డి, వైస్ చైర్మెన్‌లు ఒగ్గు దేవయ్య, పోగుల జానయ్య, కమిటి సభ్యులు సంకరమద్ది నిరంజన్‌రెడ్డి, సంకరమద్ది పుల్లారెడ్డి, ఏపూరి నాగేష్, ఎదుల రామిరెడ్డి, కుర్రి శ్రీనివాసు, కందుకూరి నరేష్, నంద్యాల హరీష్‌రెడ్డి, మీసాల నాగయ్య, శ్రీనివాస్, కృష్ణరెడ్డి, పిఈటిలు శ్రీనివాస్, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని గోపరాజుపల్లి గ్రామంలో జై భీమ్ సేన ఆధ్వర్యంలో నెలకొల్పిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా, ముఖ్య వక్తగా ప్రముఖ కవి, రచయిత జయరాజు, బౌద్ధ భిక్షువు, సన్యాసి సారిపుత్ర బంతే పాల్గొని బౌద్ధ ఆచారం వ్యవహారాలు జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ బి.వెంకటయ్య, రిటైర్డ్ పోలీస్ అధికారి కంచి ముత్తయ్య, ప్రముఖ డి.ఈ వల్లమల్ల రఘుపతి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ కీసర్ల ఉపేంత్ర సత్తిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి, జిల్లా వ్యవసాయ కార్మిక జిల్లా కార్యదర్శి సలిగజి వీరస్వామి, జై భీమ్ సేన కార్యవర్గం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బీజేపీ శ్రేణులు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పేద, మధ్య తరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మన దేశంలో వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.100 తగ్గించడంతో హర్షం వ్యక్తం చేస్తూ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎడ్ల అనిత సత్తిరెడ్డి ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొట్టు అబ్బయ్య, మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు నాతి బిక్షపతి, కళ్లెం రవీందర్, మండల కార్యదర్శి నాగం శేఖర్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బండి ఉప్పలయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షుడు సోలిపురం నర్సిరెడ్డి, సోషల్ మీడియా కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్‌కుమార్,



యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మజ్జిగ నరేష్, యువ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి కందుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖలకు ఒక న్యాయం - పారిశుద్ధ్య కార్మికులకు మరొక న్యాయమా?

ఆలేరు ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న కార్యనిర్వహణ శాఖకు సంబంధించిన వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులకు ఒక న్యాయం, పారిశుద్ధ్య కార్మికులకు మరో న్యాయమా అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక వైయస్సార్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశంకు హాజరై, మాట్లాడుతూ.. వివిధ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల కంటే పారిశుద్ధ్య కార్మికులే తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పని చేస్తున్నారని, ముందుగా పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేసిన తర్వాతనే విద్యారంగంలో, వైద్యరంగంలో, విద్యుత్ శాఖలో, మైనింగ్ శాఖలో పనిచేస్తున్న అవుట్సోర్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి గ్యార నరేష్, నియోజకవర్గం కో ఇంచార్జి గ్యాద పాక మల్లేష్, ఆలేరు మండల అధ్యక్షుడు



అందే సుధాకర్, ఆత్మకూరు మండల అధ్యక్షుడు మందుల పరుషరాములు, మండల ప్రధాన కార్యదర్శి రాంచర్ల సిద్దులు, ఆలేరు పట్టణ అధ్యక్షులు రాగల్ల విజయ్, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు బోడ నరేష్, సైదాపురం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

గుండాల ప్రభాతవార్త:

చేనేత సమస్యలపై ప్రభుత్వ స్పందన లేకపోవడం వలన శనివారం మహాత్మ గాంధీ విగ్రహానికి పలు సమస్యలపై గుండాల చేనేత సహకార సంఘం అధ్యక్షులు దుడక ఉప్పలయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. చేనేత సమస్యలపై స్పందన లేకపోవడం వలన నిరసన తెలుపుతూ మహాత్మా గాంధీ విగ్రహమునకు వినతి పత్రం అందజేసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని చేనేత సహకార సంఘం చైర్మన్ దుడక ఉప్పలయ్య హెచ్చరించారు. చేనేత కార్మికులకు గతంలో ఉన్నటువంటి పథకములు



పెండింగ్‌లో ఉన్న సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు కస్తూరి మధు, చంప సత్తయ్య, శ్రీపతి లక్ష్మీనారాయణ, పగడాల అంబదాసు, సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఘనంగా సన్మానం

గుండాల ప్రభాతవార్త:

మండలంలోని వెల్మజాల గ్రామంలో శనివారం మహిళా పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణలో మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి డి.రాజు పాల్గొని, మాట్లాడుతూ.. మహిళలు ఉన్నత చదువులు చదివి అన్ని రంగాలలో ముందుంటున్నారని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘ బంధం మహిళలకు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త నీరటి పురుషోత్తం, సంఘ బంధం అధ్యక్షురాలు కొడారి మాధవి, జోలం ఉపేంద్ర, అంగన్వాడీ టీచర్ బిల్లా సువర్ణ, ఆశ వర్కర్లు మంజుల, రేణుక, ఏవో ఏ.జయమ్మ, జ్యోతి, రజని, సుశీల, పద్మా, సరస్వతి, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మహిళా సొసైటీ అధ్యక్షురాలుగా నూకల స్వాతి

వలిగొండ ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సాక్షిగా మొట్టమొదటి సారిగా ముదిరాజ్ మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాన్ని, నూతనంగా పెద్దమ్మతల్లి సహకార సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సంఘాల ఏర్పాటు నూతి చలపతి ఆధ్వర్యంలో కీలకపాత్ర పోషించారు. అధ్యక్షురాలుగా నూకల స్వాతి, ఉపాధ్యాక్షులుగా బుంగపట్ల నాగమణి, కార్యదర్శిగా నూకల కావ్య, సభ్యులుగా కట్ట ప్రమీల, రోయ్యల కావ్య, మెడగొని మారమ్మ, రొయ్యల అంజమ్మ, కట్ట లావణ్య, కట్ట అండాలలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# జన్నాయికోడే బ్రదర్స్‌కు శివాజీ యూత్ ఆధ్వర్యంలో సన్మానం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి, మండలానికి జిల్లాలోనే ప్రత్యేక స్థానాన్ని కల్పించి మండల ప్రజలలో చిరస్మరణీయ గుర్తింపు పొందిన మాజీ ఎంపీపీ జన్నాయికోడే అమృతమ్మ శంకరయ్యల జ్ఞాపకార్థం ప్రతియేటా ఆనవాయితీగా మహాశివరాత్రి పర్వదినాన శివ భక్తుల జాగరణ సౌకర్యార్థం భక్తులకు, మండల ప్రజలను ఉత్తేజపరచడానికి ప్రజల ఆకాంక్ష మేరకు మండల స్థాయి పాఠశాలల సాంస్కృతిక కార్యక్రమాలను నేతాజీ, శివాజీ యువజన మండలిల, పాల సహకార సంఘం ఆధ్వర్యంలో వారి కుమారులు జన్నాయికోడే యుగేందర్(జిల్లా కాంగ్రెస్ నాయకులు, నేతాజీ యువజన మండలి మాజీ అధ్యక్షులు), జన్నాయికోడే నగేష్(ఆత్మకూర్ మాజీ సర్పంచ్)ల సహకారంతో ప్రతిసంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా బ్రహ్మాండంగా నిర్వహించినందుకు శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో అఖిల పక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి, రచ్చ గోవర్ధన్, పంజాల నర్సయ్య గౌడ్, పోతగాని మల్లేష్, బూడిద శేఖర్, ఎలిమినేటి మురళి, ఏలగందుల శ్రీనివాస్, పాఠశాలల యాజమాన్యాల సమక్షంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కోరే మల్లేష్, సభ్యులు యాస గోవర్ధన్, మొలుగూరి రాజు, తోండల అనిల్, పెంజాల రాజు, యాస మురళి, యాస శ్రీకాంతన, యాస నర్సిరెడ్డి, ఎండి.హైమద్, బూడిద మహేష్, రాచమల్ల సాయి, పబ్బతి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రవన్న 8వ వర్ధంతి వేడుకలు

## -ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్

ఆలేరు ప్రభాతవార్త:




భారత విప్లవ ప్రజా యుద్ధ పంథాలో పురోగమించిన కామ్రేడ్ రవన్న వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలేరు పట్టణ కేంద్రంలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పులమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్ధన్ మాట్లాడుతూ.. రవనన పార్టీ శ్రేణులకు, నాయకులకు నిత్యం అవగాహన కల్పించాడని అన్నారు. మోడీ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మార్చ్ 14న సంయుక్త కిస్సాన్ మోర్చ(ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో రైతులు ఢిల్లీ రాంలీలా మైదానంలో మహా పంచాయత్‌ను నిర్వహిస్తున్నారని, అదే రోజు తెలంగాణ రాష్ట్రంలో కూడా జిల్లా డివిజన్, హైదరాబాద్ కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు అన్ని రైతు, కార్మిక సంఘాలు చేపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు పిన్నపురెడ్డి రాఘవ రెడ్డి, ఇక్కిరి కుమార్, చిరబోయిన కొమురయ్య, వగ్గు మల్లయ్య, కొమ్మిడి గోపాల్ రెడ్డి, పాకాల నరేష్, తమ్ముడి రమేష్, కుండే బీరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జమ్మాపురం స్టేజి వద్ద చైన్ స్నాచింగ్

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి మండలంలోని జమ్మాపురం స్టేజి వద్ద శనివారం పది గంటల సమయంలో బస్ కోసం నిలిచి ఉన్న లూసమ్మ 65 అనే మహిళ మెడలో నుంచి మూడు తులాల గొలుసును ఇద్దరు దొంగలు బైకుపై వచ్చి లాక్కెళ్ళారు. లూసమ్మ కింద పడడంతో స్వల్ప గాయాలయ్యాయి. లుసమ్మ భోనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్‌ఐ సంతోష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం





మేళ్లచెరువు మార్చి 9 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులి ంగేశ్వరస్వామివారి కళ్యాణ మండలంలో శుక్రవారం రాత్రి 12గం.ల నుంచి ఉదయం 5గం.ల వరకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్య క్రమాలు కన్నుల పండువగా సాగాయి. తొలుత సకల విఘ్నాదిపతి శ్రీవిఘ్నేశ్వరుడికి తొలి పూజలుచేసి అర్చకస్వాములు కళ్యాణ తంతు ప్రారంభించారు. పార్వతి పరమేశ్వరులను పట్టువస్త్రాలతో, బంగారు ముత్యాలు, వజ్రాభరణములు, వివిధ రకాల పూలమాలలతో దివ్యమనోహరంగా అలకరించారు. కంకణధారణ, యజ్ఞోపవేతధారణ, జిలకర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, హారతులు, భక్తుల దైవనామస్మరణలు, జయ జయధ్వానాల నడుమ మేళ తాళములతో, మంగళ వాయిద్యాలతో అత్యంత వైభవంగా శివపార్వతుల కళ్యాణ ఉత్సవం జరిగింది. భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదము లను అందజేశారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆలయచైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, ధరకర్తలు ఒరుగంటి నర్సింహారావు, శ్రీనివాసరావు, పద్మ, గణేష్, గోవిందరెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాగిరెడ్డి, వెంకటేశ్వరరావు, శంభయ్య, వెంకటేశ్వర్లు, చినబాబు, చందర్‌రావు, శంకర్‌తోపాటు అతి భారీసంఖ్యలో భక్తులుపాల్గొన్నారు.

## ఉపాధి పనులను కొనసాగించాలి

### సిపిఎం కార్యదర్శి

గరిడేపల్లి,మార్చి 9 ప్రభాతవార్త

వ్యవసాయ కూలీలలకు ఉపాధిహామి ద్వారా పనులను కొనసాగించాలని సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ కోరారు. మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో జిలకర పెంటయ్య అధ్యక్షతన శనివారం జరిగిన వ్యవసాయ కార్మికసంఘం జనరల్‌బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ కూలీలకు పనులు లేక ఇతర జిల్లాలకు పనులకోసం వలసలు వెళ్తున్నారని తెలిపారు. వ్యవసాయ కూలీల పొట్టకోసం ఉపయోగపడే ఉపాధిహామి పథకాన్ని ఎత్తివేసేందుకు కేంద్రప్రభుత్వం కుట్రలు పనునతున్నట్లు ఆరోపించారు. ప్రతి కార్మికునికి 200రోజుల పనిదినాలను కల్పించాలని, రోజుకు 600రూపాయలు వేతనం ఇవ్వాలని, వారం రోజులకు ఒకసారి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. పేరుకు సాగర్ ఎడుమకాల్వ కింద ఉన్నప్పటికి బోర్లు,బావుల కింద రైతులు పంటలు వేస్తే నీళ్లలేక ఎండిపోయి అప్పుల ఉబిలో కూరుకుపోయారని తెలిపారు.



కొద్దిగా పండిన పంటను రైతులు యంత్రాల ద్వారా కోయిస్తున్నారని, దీంతో వ్యవసాయ కూలీలకు పనులు దొరకటం లేదన్నారు.పనులు లేకపోవడంతో కూలీలు ఇతర రాష్ట్రాలకు,జిల్లాలకు వలస వెళ్తున్నారని తెలిపారు. కూలీలకు జాబ్ కార్డులు ఇచ్చి కరువు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో నాగవల్లి ముత్యాలమ్మ, కోటయ్య, సరోజనమ్మ, పోలేపల్లి లచ్చయ్య, మంగమ్మ, మల్లమ్మ, పెంటయ్య, కనకయ్య, నగేష్, సునీత, సైదమ్మ, రమణ, నాగరాజు,వీరస్వామి, సరోజన, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

నేరేడుచర్లటౌన్ మార్చి 9 ప్రభాతవార్త

మహా శివరాత్రి సందర్భంగా నేరేడుచర్ల పట్టణం, మండలంలోని శివాలయాలల్లో శనివారం తెల్లవారుజామున శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని వేద మంత్రాలతో సాంప్రదాయసిద్ధంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని సోమప్ప దేవాలయంలో ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, వేదపండితులు సాగి నరసింహమూర్తి, దుర్గాప్రసాద్‌శర్మ, ఇరువంటి శ్రీపాదశర్మ, ఇరువంటి నరేందర్‌శర్మ, నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో ఆలయపూజారి ఉగ్రదండి శివప్రసాదశర్మ, దిరి ్ంచర్ల గ్రామంలోని శివాలయంలో శివపార్వతుల కళా ్యణోత్సవాన్ని మేళతాళాలతో, వేద మంత్రాలతో సాంప్రదాయబద్ధంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి వేలాది సంఖ్యలో భక్తులు హాజరుకావడంతో ఆలయ పరిసరాలు మొత్తం కిక్కిరిసిపోయాయి. మూడు రోజులు సెలవు దినాలు రావడంతో వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న స్థానికులు రావడం, ఉపవాసం ఉన్నవారు తదితర భక్తులు పాల్గొనడంతో ఆలయాలన్నీ సందడిగా కనిపించాయి. కళ్యాణ ఉత్సవానికి ముందు ఆలయాల్లో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక ్తులను ఆకట్టుక ుున్నాయి. భక ్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్లు చిత్తనూరు సత్య నారాయణ, రాచక ొండ కోటేశ ్వరరావులు పర ్యవ ేక్షించారు. స్థానిక ప్రజా ప్రతి నిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపార వేత ్తలు, దాతలు, భక్తులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా అంతరాతీయ మహిళ దినోత్సవం సంబరాలు

నేరేడుచర్లటౌన్ మార్చి 9 ప్రభాతవార్త

నేరేడుచర్లలో ఎస్ఆర్‌కె అపార్ట్‌మెంట్‌లో శుక్రవారం రాత్రి అంతరా ్జతీయ మహిళ దినోత్సవం సంబరాలను వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో అత ్యంత ఉత్సాహంగా జరుపుకునా ్నరు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం మహిళలకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసి ప్రముఖ మహిళ న్యాయవాది అరిబండి అనూష, ఉపాధ్యాయురాలు జగిని నరసకుమారి, వనితాక్లబ్‌లో వివిధ హోదాల్లో పని చేస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ వైస్ గవర్నర్ క్రౌన్ స్టార్ రాచకొండ విజయలక్ష్మి, ఇంటరే ్నషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణకుమారి, జోన్ చైర్మన్ వీరవల్లి శ్రీలత, మాజీ కోశాధికారులు ఈగ భాగ్యలక్ష్మి, గరిణె జ్యోతి, కొత్త పద్మ, బోనగిరి కళావతి, గరిణె అనూరాధ, పలువురు మహిళలు పాల్గొన్నారు.







## సొంత ఖర్చులతో జానలదిన్నె గ్రామస్థులు సిఇ కెమెరాల ఏర్పాటు

నేరేడుచర్లటౌన్ మార్చి 9 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం జానల్‌దిన్న గ్రామస్థులు సొంత ఖర్చులతో గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకొని ఆదర్శంగా నిలిచారు. జానల్‌దిన్న గ్రామస్థులు మానవత్వాన్ని చాటుకొని సొంత ఖర్చులతో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంపట్ల పలువురు అభినందించారు. ఈ సందర్భంగా తక్కెళ్ల నాగార్జున మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వస్తే గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దవచ్చని, నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని, ఒక్క కెమెరా 100 మంది పోలీసులతో సమానమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుసుమ సోమిరెడ్డి, చాడ కృష్ణారెడ్డి, రాపోలు లక్ష్మినారాయణ, పోలె వెంకటేశ్వర్లు, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సోమప్ప దేవాలయానికి కోడెదూడ బహుకరణ

నేరేడుచర్లటౌన్ మార్చి 9 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామ పంచాయితీపరిధిలోని చారిత్రాత్మక సోమప్ప సోమేశ్వర దేవాలయానికి ఊట్లపల్లి గ్రామానికి చెందిన గజ్జి వెంకన్న వెలమంచమ్మ దంపతులు కోడెదూడను శనివారం ఆలయ కమిటి చైర్మన్ చిత్తనూరి సత ్యనారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సోమప్ప ఆలయానికి దాతలు అందజేసిన విరాళాలను సద్వినియోగం చేసుకొని ఆలయ అభివృద్ధి కృషి చేస్తానన్నారు. భక్తులకు కావలసిన మరిన్ని సౌకర్యాల కల్పనకు దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లొడంగి లక్ష్మయ్య, సభ్యులు పెండెం సైదులు, పగిడిమర్రి సోమయ్య, ఆలయపూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి జారిపడి హామాలీ కార్మికుడు మృతి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన కడారు పర్వతాలు(45) శనివారం చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు జారిపడగా వెంటనే చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డ్యూటీ డాక్టర్ పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లుగా నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య కమలమ్మ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రాజాపేట ఎస్ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు.



# ఫ్లైఓవర్ నిర్మించొద్దని ఎమ్మెల్యేకు వ్యాపారస్తులు వినతి

తిరుమలగిరి,మార్చి 9,ప్రభాతవార్త:-

తిరుమలగిరిమండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వ్ద ఫ్లైఓవర్ నిర్మించొద్దని స్థానిక వ్యాపారస్తులు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు శుక్రవారం నాడు సమీపన ఫ్లైఓవర్ నిర్మాణం ఆఫ్‌చేయాలని వారు వినతిపత్రంతో ఎమ్మెల్యేలను కోరారు.స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాపారస్తులకు ఇబ్బంది కలగకుండా రోడ్డు వెంబడి ఉన్న ఇంటి యజమానులు సెట్ బ్యాక్ అయినచో సమంత కాంటాక్ట్‌తో మాట్లాడాతనని వారికి హామీ ఇచ్చారు.మంత్రలతో మాట్లాఇ ఫ్లైఓవర్‌పై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.దీనిపై వ్యాపారస్తులు సంతోషం వ్యక్తం



చేశారు.ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన వారిలో సామాంజనేయులు సుంకరి జనార్ధన్,గుండ భాస్కర్,చేను శ్రీను,బాంబేరాజు,గుజ్జల శేఖర్,జెమిని రాజేశ్వర్, కాంసెట్ శ్రీనివాస్ కడెం మల్లయ్య, రమేష్ మామిడాల రమేష్ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేసే కఠిన చర్యలు తప్పవు

## -సీఐ శ్రీనివాసరెడ్డి

శాలిగౌరారం ప్రభాతవార్త:

అనుమతులు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని శాలిగౌరారం సీఐ శ్రీనివాస రెడ్డి హెచ్చరించారు. శాలిగౌరారం పోలీస్ స్టేషన్‌ను ఆయన శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను, పరిసరాలను, క్రైం వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ.. ఇసుక అక్రమ రవాణా చేసే వ్యక్తులపై వాహన యజమానులపై కేసులు పెట్టి జైలుకు పంపుతామన్నారు. సర్కిల్ పరిధిలో క్రైం రేటు తగ్గిందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు స్నేహిత పూరిత వాతావరణంలో ఓట్లు వేసుకోవాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల సిబ్బంది



అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట శాలిగౌరారం ఎస్ఐ ఎం.అవిలయ్య, హెడ్ కానిస్టేబుల్ జిల్లపల్లి శ్రీనివాస్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# విద్యుత్ తీగలు తెగిపడి ఎద్దు మృతి

శాలిగౌరారం ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలు మేతమేస్తున్న ఎద్దుపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శాలిగౌరారం మండలం భైరవునిబండ గ్రామ శివారులో శనివారం జరిగింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని భైరవునిబంద గ్రామంలో పులిచర్ల సోమయ్యకు చెందిన ఎద్దు గ్రామ శివారులో మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలు తెగి ఎద్దుపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఎద్దు విలువ దాదాపు రూ.60వేల వరకు ఉంటుందని బాధితుడు పులిచర్ల సోమయ్య తెలిపారు. విద్యుత్ అధికారులు చనిపోయిన ఎద్దుకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

# యాదగిరీషుని పట్టు వ్రస్త్రాల తయారీని పరిశీలించిన దేవస్థాన అధికారులు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలలో పోచంపల్లి పద్మశాలి మహాజన సంఘం వారు స్వామివారికి సమర్పించే పట్టు వస్త్రాల తయారీలో సుమారు 20 రోజుల నుండి నియమ నిష్ఠలతో తయారు చేసి స్వామివారికి ఇట్టి పట్టు వస్త్రాలు ఈ నెల 11న బ్రహ్మోత్సవ ప్రారంభం రోజున సమర్పించే పట్టు వస్త్రాల తయారీని శనివారం యదాద్రి ఆలయ అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు శ్రీరాములు, ఆలయ అధికారులు డీవై ఈవో భాస్కర్ శర్మ, ఏఈఓ శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని ఉపవాసం ఉన్న భక్తుల కోసం శనివారం దేవాలయంలో దాతల సహకారంతో అననదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి అభిషేకాలు నిర్వహించి రాత్రి శివపార్వతుల కళ్యాణం అనంతరం శివపార్వతుల పల్లకి సేవ నిర్వహించారు. శ్రీ రామ భక్తమండలి చేత ఆర్కెస్ట్రా కార్యక్రమాన్ని నిర్వహించి రాత్రి లింగోద్భవ సమయంలో రుద్రాభిషేకం నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణానికి సంబంధించిన పట్టు వస్త్రాలు, పుస్తె మెట్టెలు, డెకరేషన్, ఆర్కెస్ట్రాన్ని ఇమ్మడి సంతోష్, చంద్రకాంతక్క, శివకాంత్ అందజేశారు. శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి దాతలు కూరెళ్ళ గురువయ్య, బోయిని బిక్షపతి, ఆకుల రాజయ్య, దుగ్యాల రవికుమార్, మడిగే వెంకటస్వామి, పిడుగు వెంకటేష్, బోయిని మైపాల్, ఆకుల సిద్ధు, శ్రీరాములు యాదగిరి, ఆకుల పెద్దోళ్ల రాములు, అరిగే మైపాల్, గడ్డి నరసయ్య, వెన్న కూచి రమాకాంత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.






# నేరేడుచర్లలో మైనర్ బాలికపై అత్యాచారం

## - పరారీలో నిందితుడు

నేరేడుచర్లటౌన్ మార్చి 9 ప్రభాతవార్త

అంతరా జ తీయ మహిళ దినోత్సవం నిర్వహించుకొని ఒకరోజు గడవక ముందే నేరేడుచర్ల పట్టణంలో ఒక మైనర్ బాలికపై 45 సంవత్సరాల వ్యక్తి అత్యాచారానికి పాల్పడిన సంఘటన జరిగింది. నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్ శనివారం విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్లకు చెందిన 14 ఏళ్ల బాలికపై ఇదే పట్టణానికి చెందిన షేక్ సుభానీ (45) అత్యాచారం చేసి పరారైనట్లు తెలిపారు. బాలిక ఈ విషయం తల్లికి చెప ్పడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేసు ్తన్నట్లు తెలిపారు. సంఘటన ప్రాంతాన్ని హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు పరిశీలించారు. నిందితుడిని పట్టుకోవడం కోసం ప్రత్యేక టీంలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# రవన్న స్ఫూర్తితో ఇండ్ల స్థలాల సాధనకోసం పోరాడుదాం

## - పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి అఖిల్‌కుమార్

నేరేడుచర్లటౌన్ మార్చి 9 ప్రభాతవార్త

గోదావరిలోయ ప్రతిఘటన పోరాటయోధుడు, సిపిఐ ఎంఎల్ ప్రజాప ంథా ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కేంద్ర కమిటి సభ్యులు, కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) స్ఫూర్తితో ఇండ్ల స్థలాల సాధన కోసం పోరాడుదామని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి అఖిల్‌కుమార్, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కమిటి సభ్యులు పేర్ల నాగయ్యలు పిలుపునిచ్చారు. శనివారం రవన్న 8వ వర్ధంతిని నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పీడిత,తాడిత ప్రజల విముక్తి కోసం 48 సంవత్సరాల అజ్ఞాత జీవితంలో అనేకపోరాటాలు నిర్వహించిన గొప్ప విప్లవయోధుడు కామ్రేడ్ రవన్న అన్నారు. ఆయన ఉద్యమస్ఫూర్తిని ప్రతి ఒక ్కరు అలవర్చుకొని సమస్యలపై పోరాటం చేయాలనికోరారు. ఈ కార్య క్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కన్వీనర్ వాస పల్లయ్య, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, పిఓడబ్ల్యు నియోజకవర్గ కన్వీనర్ నందా సత్తమ్మ, మరియమ్మ, మాలాంబి, శ్యామల, కావ్య, లావణ్య, బుచ్చమ్మ, అలివేలు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ శాఖ అధ్యక్షుడిని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే

అడ్డగూడూరు ప్రభాతవార్త:



హృదయ సంబంధిత అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న చిర్రగూడూరు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిత్తలూరి సోమనారాయణను శనివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట వల్లంబట్ల రవీందర్, చిత్తలూరి వెంకటయ్య, కూటికంటి రమేష్, మందుల సోమయ్య, కూటికంటి సోమయ్య, చిత్తలూరి చైతన్య, చిత్తలూరి అశోక్, ఖమ్మంపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం చేసిన రక్తాని మల్లేష్

*బీబీనగర్, మార్చి 9 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆర్‌పిఎల్ గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్‌ను నిర్వహించారు. ఈ క్రీడల్లో ప్రథమ బహుమతి గెలుపొందిన జట్టుకు కాంగ్రెస్ నాయకులు రక్తని మల్లేశం సమకూర్చిన రూ.25 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ గ్రామీణ క్రీడలు యువత మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా దృఢంగా తయారు కావడానికి ఎంతో దోహదపడుదు తాయన్నారు. చదువుతో పాటు క్రీడల్లో సైతం రాణించా లన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, రక్తని కృష్ణ, అంబటి చంద్రయ్య, గుంటిమీద అశోక్, బండారి కిషోర్, సిద్దగోని శ్రీకాంత్, దొంతరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, పొట్టల అశోక్, జక్కి నాగేష్, రాగి జగదీష్, మేకల కుమార్ తదితరులున్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పొటోళ్ల శ్యామ్‌గౌడ్

*బీబీనగర్, మార్చి 9 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం మహాదేవపురం గ్రామంలో అక్కన్న మాదన్న ఆలయ వార్షిక బ్రహ్మోత్స వాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ గద్దం బాలక్రిష్ణగౌడ్, నాయకులు కాసుల ఆంజనేయులుగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దండెం ప్రభాకర్, టంటం జహంగీర్, బద్దం వాసుదేవరెడ్డి, రామస్వామి శ్రీనివాస్‌రెడ్డి, పల్లా భాస్కర్‌రెడ్డి, గాండ్ల రమేష్, ధర్మకర్తలు తదితరులున్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

*బీబీనగర్, మార్చి 9 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం మహాదేవపురం గ్రామంలో గల అక్కన్న మాదన్న ఆలయాల్లో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా శివాలయంలో రుద్రాభిషేకం, నిర్వహించిన అనంతరం శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, సందిగారి బస్వయ్య, ఆలయ కమిటీ చైర్మన్ దండెం ప్రభాకర్, ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్, పంజాల వెంకటేశం, గద్దం బాలక్రిష్ణ, కాసుల ఆంజనేయులు, సుర్కంటి సత్తిరెడ్డి, టంటం జహంగీర్, పల్లా భాస్కర్‌రెడ్డి, గాండ్ల రమేష్, ధర్మకర్తలు తదితరులున్నారు.

## నేడు దేవరకొండకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాక

*దేవరకొండ, మార్చి 09, ప్రభాతవార్త:*



రాష్ట్ర రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు దేవరకొండ నియోజకవర్గంలో పర్యటించ నున్నారు. ఉదయం 10.30 గంటలకు చింతపల్లి మండల కేంద్రానికి చేరుకొని రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేసి, 11 గంటలకు సాయిబాబా ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 12 గంటలకు దేవరకొండ పట్టణంలో డిండి ఎక్స్‌రోడ్డు నుండి మైనంపల్లి బ్రిడ్జి వరకు రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు శనివారం ఎమ్మెల్యే బాలు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## క్రీడా రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలి : జక్కి నగేష్



**బీబీనగర్, మార్చి 9 ప్రభాతవార్త:** బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో ఆర్‌పిఎల్-4 గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్స్ మహా శివరాత్రి పండుగ సందర్భంగా నిర్వహించారు. బిఆర్‌ఎస్‌వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ ద్వితీయ బహుమతి కింద గెలుపొందిన జట్టుకు రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యం కోసం దోహద పడుతాయన్నారు. గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించి గెలుపు కోసం పాటుపడాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడలను నిర్వహించేందుకు ముందుకు వచ్చిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

*బీబీనగర్, మార్చి 9 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం మక్తా అనంతారం గ్రామంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కల్యాణోత్సవాల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమా మహేశ్వర స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మబోయిన కిషేందర్, బింగి ఐలయ్య, గారా వెంకటేశం, జంగయ్య, బాలబోయిన బాలనర్సింహా, ఎలిమినేటి బసవరెడ్డి, ధర్మబోయిన మహేష్, కిరణ్, శ్రీరామ్, జంగయ్య, నర్సింహా, ఐలయ్య, పెంటయ్య, సుధాకర్, బాలయ్య, మహేష్, జనార్ధన్, ప్రవీన్, భాను, చిన్న మాదగోని దశరథ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం

*మఠంపల్లి మార్చి 9 ప్రభాతవార్త*



మహా శివరాత్రి సందర్భంగా మండలవ్యాప్తంగా ఉన్న శివాలయాలలో శుక్రవారం రాత్రి శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. ప్రసిద్ధ పుణ్యక్షేత్ర మైన మట్టపల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి అనుసంధానంగా ఉన్న శ్రీపార్వతి రామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి 11.30ని.లకు స్వామి వారి కళ్యాణం దేవస్థానం అర్చకులచే శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం మహన్యాసపూర్వక ఏకాదశరుద్రాభిషేకములు, లింగోద్భవ కాల అభిషేకములు నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని కళ్యాణాన్ని తిలకించి తరించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పాలకవర్గంవారు అన్నిఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, దేవస్థాన పాలకవర్గం, దేవాలయ అర్చకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేషనల్ కో.ఆపరేటివ్ డాటా బేస్ పోర్టల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



శుక్రవారం నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి న్యూఢిల్లీలోని కేంద్ర మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ కో.ఆపరేటివ్ డేటాబేస్ పోర్టల్‌లో పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో పూరి గుడిసె దగ్ధం

**- రూ. 2లక్ష ఆస్తినష్టం**

**- ఎంపిపి గోపాల్ ఆధ్వర్యంలో రూ.50 వేల ఆర్థిక సహాయం**



**పాలకవీడు మార్చి 9 ప్రభాతవార్త:** విద్యుదాఘాతంతో పూరి గుడిసె దగ్ధమైన సంఘటన పాలకవీడు మండలంలోని మీగడంపాడు తండాలో శుక్రవారం రాత్రి చోటు చేసకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మీగడంపాడుతండాకు చెందిన భూక్య బాబు తన 5గురు కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం సాయంత్రం మేళ్లచెరువు జాతరకు వెళ్లారు. రాత్రి 11 గంటల సమయంలో పూరి గుడిసెలోనుంచి ఒకేసారి మంటలు ఎగసిపడటంతో చుట్టు పక్కలవారు మంటలను చూసి ఆర్పడానికి ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఇంటిలో ఉన్న బీరువా, టివి. ఇతర సామాగ్రితో సహా మొత్తం దగ్దమైనట్లు తెలిపారు. ఎంపిపి గోపాల్ సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి తక్షణ సహాయం రూ.10 వేలు అందజేశారు. దీంతోపాటు గ్రామంలోని పులుపురి సహకారంతో మరో రూ.50 వేలు సేకరించి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి గోపాల్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు.

## దుర్గాభవాని మెడికల్ షాప్‌కు అధికారులు నోటీసులు

**మఠంపల్లిలో కోడిన్ పాస్పేట్ సిరప్, నైట్రాజపం 10, టాబ్లెట్స్ దందా**



**మఠంపల్లి మార్చి 9 ప్రభాతవార్త :** మఠంపల్లి మండలకేంద్రంలోని దుర్గా భవాని మెడికల్ షాప్‌లో నిషేధిత సిరప్‌లను, టాబ్లెట్స్‌ను నాలుగు రోజుల క్రితం అధికారులు పట్టుబడిచేసి సంబంధిత నిషేధిత మందులు సరపరా చేసిన పలు మెడికల్ ఏజెన్సీలపై కేసులు నమోదు చేసిన అధికారులు శనివారం వారికి నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో డ్రగ్ అండ్ ఎక్సైజ్ అధికారులు తహసిల్దార్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుర్గా భవాని మెడికల్ షాప్‌లో 80 నిషేధిత కోడిన్ పాస్పేట్ సిరప్‌లు, నైట్రాజపం 150 టాబ్లెట్స్ దొరికాయని వాటిని సీజ్ చేసి సంబంధిత షాపు కోదాడ సాయిదుర్గా, వెంకటసాయి మెడికల్ ఏజెన్సీల మీద కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. 18సి యాక్ట్ ప్రకారం లైసెన్స్ రద్దుచేసి షాప్ సీజ్ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. యువత బలహీనతను క్యాష్ చేసుకొని నిషేధిత మందులు అమ్మితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. అనంతరం మండలకేంద్రంలోని వివిధ మెడికల్ షాపులలో సోదాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ ఇన్స్‌పెక్టర్ సరేందర్, కోదాడ ఎక్సైజ్ ఎస్ఐ గోవర్ధన్, మఠంపల్లి తహసిల్దార్ మంగ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి - మంత్రి ఉత్తమ్

- హుజుర్‌నగర్‌లో ఉత్తమ్ పర్యటన
- ఆద్యంతం ఉల్లాసంగా....ఉత్సాహంగా...సాగిన కార్యక్రమాలు
- 9 కోట్ల పనులపై సమీక్షలు....పరిశీలనలతో మంత్రి బిజి....బిజీ
- హడావడిగా కనిపించిన అధికార యంత్రాంగం





**హుజుర్‌నగర్ /హుజుర్‌నగర్ టౌన్ మార్చి 9 ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన హుజుర్‌నగర్ పట్టణంలో శనివారం రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖా మాత్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆద్యంతం ఉల్లాసంగా.... ఉత్సాహంగా.... ఆయన కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేశారు.. ఉదయం 11గంటలకు హుజుర్‌నగర్ ప్రారంభమైన ఆయన కార్యక్రమాలు సాయంత్రం 4.30నిమిషాల వరకు కొనసాగాయి. వివిధ శాఖల అధికారులతో సమీక్షలు, పట్టణంలోని వివిధ పనులకు సంబంధించిన పనులను ఆయన పరిశీలించారు.మొదట పట్టణంలోని టౌన్‌హాల్‌ను రిశీలించి అనంతరం సమావేశం నిర్వహించి అభివృద్ధి పనులకోసం కోటి రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. టౌన్‌హాల్ నిర్వహణ మున్సిపాలిటీ అధికారుల పర్యవేక్షణలో ఉంటుందన్నారు. పట్ఠణంలోని రహదారులు, డ్రైనేజిలు, పైప్‌లైన్ తదితర పనులకోసం 5కోట్ల30లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఎంతో ఉపయోగపడే హుజుర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 2కోట్ల 25లక్షలతో సిటీస్కాన్ మిషన్ మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం కాపాడే విషయంలో తమ ప్రభుత్వం ముందుంటుందన్నారు. ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే విషయంలో అధికారులు పూర్తి సహకారం అందించాలని రాజకీయాలతో సంబంధం లేకుండా హుజుర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధికోసం అన్ని వర్గాలతో కలిసి ముందుకెళ్తున్నట్లు ఆయన వివరించారు. రామస్వామి గట్టు వద్ద క్రిస్టియన్ స్మశానవాటికను పరిశీలించారు. స్మశానవాటిక పనులకోసం 50లక్షలు మంజూరు చేయడం జరిగిందని, జరిగే పనులపై అధికారులతో చర్చించారు. అనంతరం అక్కడ సమీపంలో ఉన్న హౌసింగ్ కాలనీకోసం 70కోట్లతో చేపట్టే పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణంలోని కోర్టు కాంప్లెక్స్‌కోసం 5ఎకరాలు కెటాయించాలని ఆర్డీవో శ్రీనివాస్‌ను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. ఎలాంటి రాజకీయ వత్తిడిలేకుండా మీవిధులు నిర్వహించుకోవచ్చని తెలిపారు.

నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా అవసరమైన చర్యలను ముందు జాగ్రత్తగా తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పులిచింతల బ్యాక్ వాటర్ ద్వారా గతంలో తాగునీటిని అందించడం జరిగిందని, దానిని పరిశీలించి అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి కాలం వచ్చింది కాబట్టి ఆర్‌డబ్ల్యూఎస్,పంచాయతీరాజ్ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వీటితో పాటు మండల పరిషత్ కార్యాలయంలో ఎన్‌ఆర్‌ఇజిఎస్ పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 11వతేది వరకు కొత్త పనులను మంజూరు చేయాలని డిఆర్‌డిఏ పిడిని ఆదేశించారు. నియోజకవర్గం కేంద్రంలోని రింగ్‌రోడ్డు పనులపై అధికారులతో చర్చించి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, వివిధ శాఖల రాష్ట్ర,జిల్లాస్థాయి అధికారులు ఉన్నారు.





## శివపార్వతుల దయతో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలి





- భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- తొమ్మిది లైటింగ్ ప్రభలను ప్రారంభించిన ఉత్తమ్
- ప్రభోత్సవములను తిలకించిన 3లక్షల మంది భక్తులు

**మేళ్లచెరువు మార్చి 9 ప్రభాతవార్త :** స్థానిక శ్రీఇష్టకామేశ ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో జరుగుతున్న మహా శివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవ తిరునాళ్ల జాతర కార్యక్ర మాలలో శుక్రవారం రాత్రి 10గం.నుంచి అర ్ధరాత్రి 2 గం.లకు వివిధ కార్యక్రమాలలో ప్రారంభోత్సవాలలో భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. శివపార్వతుల దయతో సకల దేవీ దేవతలదయతో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు పుష్కలంగా లభించాలని, రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరగాలని ప్రార్థించానని అన్నారు. ఆలయ ప్రాంగణంలో తొలుత ఉత్తమ్‌కు మంగళ వాయిద్యాలతో ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. తదుపరి శ్రీస్వయంభు శివపార్వతులను దర్శించుకొని రాష్ట్ర ం అభివృద్ధి చెందాలని మొక్కుకున్నారు. ఆలయ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. తదుపరి 9 లైటింగ్ ప్రభలను, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. తదుపరి ఎద్దుల పందేలను ప్రారంభించారు. ఆలయప్రాంగణంలో భారీస్థాయిలో ఏర్పాటు చేసిన దుకాణములను, అన్న ప్రసాదవితరణ కార్యక్రమాలను పరిశీలించారు. ఐదు రోజుల తిరునాళ్ల జాతర కార్యక్రమాలు శాంతియుతంగా, గొప్పగా జరగాలని అన్నారు. మంత్రి ఉత్తమ్‌ను ఆలయ మరా ్యదలతో వేదపండితులు ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు, జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఆర్డీవో శ్రీనివాసులు, డీఎస్ీ ్ప శ్రీధర్‌రెడ్డి, సిఐ రజితారెడ్డి, ఎస్‌ఐ పరమేష్, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ మహేంద్రకుమార్, కార్యనిర్వహణ అధికారి గుజ్జ ల కొండారెడ్డి, ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి గోవిందరెడ్డి, కాకునూరు భాస్కరరెడ్డి, ఒరుగంటి నర్సింహారావుతోపాటు అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ధర్మకర్తలు, జాతర కమీటిల సభ్యులు, లక్షలాది మంది



## యాదగిరీషుని బ్రహ్మోత్సవాలకు రండి ...!

### ముఖ్యమంత్రి,మంత్రులకు ఆహ్వానపత్రం అందజేసిన ప్రభుత్వ విప్ ఐలయ్య



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో జరుగనున్న శ్రీస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, దేవస్థాన కార్యనిర్వహణాధికారి రామకృష్ణారావులు శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులకు ఆహ్వానపత్రం అందజేశారు. శనివారం సాయంత్రం హైద్రాబాద్‌లోని మినిష్టర్స్ క్వాటర్స్‌లో ఉన్న మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను బీర్ల అయిలయ్య మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, మున్సిపల్ కౌన్సిలర్‌లు, ఆలయ ప్రధాన అర్కఉడు నల్లందిగల్, నర్సింహాచార్యులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







